## ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

### సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

**సంగారెడ్డి మున్సిపాలిటీ, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:** ఈ నెల 17న నిర్వహించనున్న ప్రజాపాలన దినోత్సవ వేడుకలు విజయవంతం చేయాలని సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం ప్రజాపాలన దినోత్సవం వేడుకల నిర్వహణ ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన శాఖలవారీగా బాధ్యతలను కేటాయించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాల సమన్వయం, అగ్నిమాపక వాహనాల ఏర్పాటు, విధి విధానాలను అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజాపాలన దినోత్సవం వేడుకలు విజయవంతం చేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అధికారి పద్మజారాణి, డిఎస్‌పి సత్తయ్యగౌడ్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బాలసరోజ, పౌరసరఫరాల శాఖ మేనేజర్ అంబదాస్ రాజేశ్వర్, జిల్లా హార్టికల్చర్ అధికారి సోమేశ్వరరావు, ఆర్ అండ్ బి ఎస్ఇ, ట్రాన్స్‌కో ఎస్ఇ, సంగారెడ్డి ఇన్‌చార్జ్ రెవెన్యూ డివిజనల్ అధికారి పాండు, కలెక్టరేట్ హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ విజయలక్ష్మి ్మ, తహసిల్దార్ జయరాం, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, అధికారులు



మెదక్ I సంగారెడ్డి I సిద్దిపేట

## ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడాలి : ఏసిపి

**అక్కన్నపేట, సెప్టెంబరు 16, ప్రభాతవార్త :** పోలీసుస్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని ఏసిపి సదానందం ఆదేశించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం అక్కన్నపేట పోలీసుస్టేషన్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పోలీసుస్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశీలించి వర్టికల్ వారీగా ఎవరెవరు ఏఏ విధులు నిర్వహిస్తున్నారని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రిసెప్షన్‌లో నమోదవుతున్న దరఖాస్తులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వర్టికల్ వారిగా సమర్థవంతంగా విధులు నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. విజబుల్ పోలీసింగ్ పై దృష్టిసారించాలన్నారు. అంకితభావంతో విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ముందస్తు సమాచారాన్ని సేకరించాలన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలన్నారు. సీసీ కెమెరాల ప్రాముఖ్యతను ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్, అక్కన్నపేట ఎస్ఐ ప్రశాంత్, సిబ్బంది తదితరులు ఉన్నారు.



రోడ్డు కనెక్టివిటి గురించి జీహెచ్‌ఎంసి కమిషనర్‌తో కలిసి పరిశీలిస్తున్న ఎంపి రఘునందన్‌రావు

## రూ. 100 కోట్లతో కనెక్టివిటీ రోడ్డు

### -రోడ్డును పరిశీలించిన ఎంపి, కమిషనర్

**రామచంద్రాపురం, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** బీహెచ్ఈఎల్ చౌరస్తా నుంచి అమీన్‌పూర్ వరకు 100 కోట్లతో రోడ్డు కనెక్టివిటీ చేయాలని జీహెచ్ఎంసి కమీషనర కర్ణన్‌కు కోరినట్లు ఎంపి రఘునందన్‌రావు పేర్కొన్నారు. మంగళవారం జీహెచ్ఎంసి కమీషనర్‌తో కలిసి ఎంపి రఘునందన్‌రావు కానుకుంటలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎంపి రఘునందన్‌రావు మాట్లాడుతూ భేల్ నుంచి అమీన్‌పూర్ మీదుగా సుల్తాన్‌పూర్ మెడికల్ డివైస్ పార్క్ వరకు రోడ్డు కనెక్టివిటీ అవసరాన్ని కమిషనర్‌కు వివరించామన్నారు. నాలాకు ఆనుకుని ఉన్న ఎన్‌క్రోచ్‌మెంట్స్‌ను తొలగించి నాలాపై నుంచి రోడ్డును వేస్తే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని, ఫలితంగా వాహన చోదకులకు ట్రాఫిక్ సమస్య తప్పుతుందని కమిషనర్‌కు వివరించామన్నారు. రోడ్డు కనెక్టవిటీ కొరకు గతంలో జీహెచ్ఎంసి కౌన్సిల్ సమావేశంలో ప్రస్తావించినట్లు గుర్తు చేశారు. నెల రోజుల నుంచి ప్రతి రోజు మానిటర్ చేయడంతో కమిషనర్ కర్ణన్ ప్రత్యక్షంగా స్థల పరిశీలకు వచ్చారన్నారు. 100 కోట్లతో వంద రోజుల వ్యవధిలో రోడ్డు పనులు ప్రారంభించాలని, కమిషనర్ స్పందించి పనులకు శ్రీకారం చుట్టకుంటే నిరసన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు నర్సిరగౌడ్, ఈర్ల రాజు, ఎడ్ల రమేష్, అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల పనుల్లో వేగం పెంచండి

### సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ గరీమా అగ్రవాల్



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పనులు పరిశీలిస్తున్న గరీమా అగ్రవాల్

**దుబ్బాక, సెప్టెంబరు 16, ప్రభాతవార్త :** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ గరీమా అగ్రవాల్ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దసరాకల్లా గృహప్రవేశాలకు సిద్ధం చేయాలన్నారు. యుద్ధ పాతిపదికన పనుల్ని పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. మంగళవారం దుబ్బాకలోని 15వ వార్డు, మున్సిపల్ పరిధిలోని 6వ వార్డు చేర్వాపూర్‌లో చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్‌తో కలిసి ఆమె పరిశీలించారు. ఇదివరకే ముగ్గులు పోసి ఉన్న వారి బేస్మెంట్ లెవల్ వారం రోజుల్లో పూర్తయ్యేలా చూడాలని భవన నిర్మాణం గురించి మేస్త్రీలకు సూచించారు. వారితో ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

## జాతీయ కాంగ్రెస్ వర్కర్స్ కమిటీ

## తెలంగాణ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మధు

**చిన్నకోడూరు, సెప్టెంబరు 16, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని అల్లీపూర్ గ్రామానికి చెందిన అంకర్ మధును జాతీయ కాంగ్రెస్ వర్కర్స్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమిస్తూ జాతీయ అధ్యక్షులు గురువేంద్రసింగ్ మెహతా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా అంకర్ మధు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యత అప్పగించిన జాతీయ అధ్యక్షునికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీలో కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకు తప్పకుండా గుర్తింపు లభిస్తుందన్నారు. పార్టీని బలోపేతం చేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

### స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి

## క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించిన ఏబివిపి

**హుస్నాబాద్ రూరల్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త :**

స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఏబివిపి జిల్లా కన్వీనర్ సావుల ఆదిత్య ఆధ్వర్యంలో పట్టణంలోని మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ క్యాంపు కార్యాల యాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా ఏబివిపి జిల్లా కన్వీనర్ సావుల ఆదిత్య మాట్లాడుతూ రాష్ట్ర పభుత్వం విద్యార్థుల పట్ల రెండేళ్ల నుంచి మొండి వైఖరి అవలంభిస్తున్నారు. కాంగ్రెస్ సర్కారు హయంలో రెండు సార్లు ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు పెండింగ్ బకాయిలను విడు దల చేయాలని బంద్‌కు పిలుపునివ్వడం చూస్తుంటే ప్రభుత్వానికి విద్యా వ్యవస్థపై ఎంత చిత్తశుద్ధి ఉందో ఆర్థమవుతుందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర సర్కార్ పెండింగ్ బిల్లులను విడుత వారిగా కాకుండా పూర్తి స్థాయిలో వెంటనే విడుదల చేయాలన్నారు. పెండింగ్ బకాయిలను పూర్తిగా విడుదల చేయకుంటే రాష్ట్రంలో సిఎంతోపాటు మంత్రులను ఎక్కడికక్కడ అడ్డుకుం టామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏబివిపి నాయకులు రాకేష్, చరణ్, పరశురాం, జేశ్వంత్, రాజేష్, రాజు, అంజి పాల్గొన్నారు.



మంత్రి క్యాంపు కార్యాలయాన్ని ముట్టించి ఆందోళన చేస్తున్న దృశ్యం

# ప్రభుత్వాసుపత్రుల్లోనే నాణ్యమైన వైద్యం

### సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలి

### సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి

**జగదేవ్‌పూర్, సెప్టెంబరు 16 (ప్రభాతవార్త):**

ప్రభుత్వాసుపత్రుల్లో నాణ్యమైన వైద్యం ప్రజలకు అందుతుందని, ప్రజలు ప్రభుత్వాసుపత్రుల్లోనే చికిత్స చేయించుకోవాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె.హైమావతి అన్నారు. జగదేవ్‌పూర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో ఓపి రిజిస్టర్‌ను పరిశీలించి ఉదయం 11.15 గంటల వరకు 2 ఓపిలు మాత్రమే చూశారని పిహెచ్‌సి వైద్యాధికారి సత్యప్రకాష్‌ను ప్రశ్నించారు. మెడిసిన్ స్టోర్‌లో మందుల పంపిణీకి వెళ్లివచ్చానని కలెక్టర్‌కు వివరించారు. పిహెచ్‌సిలో ఒళ్లు నొప్పులు, జ్వరంతో కనిపించిన వృద్ధురాలిని పలకరించి ప్రభుత్వాసుపత్రిలోనే వైద్యం చేయించుకోవాలని, వైద్యులు చెప్పిన సలహాల ప్రకారం మందులు వేసుకోవాలని సూచించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూ హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో నప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని తహసీల్దార్ నిర్మలకు సూచించారు.



జగదేవ్‌పూర్ పిహెచ్‌సిని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ కె.హైమావతి

**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో వేగం పెంచాలి...**

దౌల్తాపూర్ గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను జిల్లా కలెక్టర్ హైమావతి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు ఈరబోయిన లావణ్యతో మాట్లాడుతూ బేస్‌మెంట్ పేమెంట్ వచ్చాయా అని ప్రశ్నించగా బిల్లు వచ్చిందని తెలపగా ఇంటి నిర్మాణం బాగుందని, మిగతా పనులు పూర్తిచేసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ స్థాయిని బట్టి లబ్ధిదారులకు అమౌంట్ బ్యాంక్ ఖాతాలో జమ అవుతాయని చెప్పారు. మండలంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో వేగం పెంచాలని ఎంపిడిఓ రాంరెడ్డిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఆర్డీవో చంద్రకళ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులు గురుకులాలను సద్వినియోగం చేసుకోవాలి

### తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్ పురుషోత్తం

**కౌడిపల్లి, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:**

సిఎం రేవంత్‌రెడ్డి గ్రామీణ ప్రాంత విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని ఏర్పాటుచేస్తున్న నైపుణ్య కేంద్రాలను, సమీకృత గురుకులాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఆచార్య ఇటికాల పురుషోత్తం పేర్కొన్నారు. మండల పరిధిలోని రాయిలాపూర్ గ్రామంలో కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ప్రత్యేక శిబిరం ఐదు రోజులుగా నిర్వహించడం జరుగుతుంది. కాగా ఐదో రోజైన మంగళవారం ప్రత్యేక శిబిరం నిర్వహించిన ముందుస్తు ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఆచార్య ఇటికాల పురుషోత్తం, డా. రవితేజ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి నర్సాపూర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, ఎన్ఎస్ఎస్ చైర్మన్ హుస్సేన్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇటికాల పురుషోత్తం మాట్లాడుతు బాపూజీ స్ఫూర్తితో స్థాపించిబడిన జాతీయ సేవాపథకంలో భాగస్వామ్యులైన ప్రతి ఒక్క వలాంటీరుకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. నేటి యువత గంజాయి, మత్తుపదార్థాల జోలికి పోకుండా కష్టాంగా కాకుండా ఇష్టంగా చదివి మీ ఆశయాలను నెరవేర్చుకోవాలని ఆయన సూచించారు. అనంతరం డా.రవితేజ మాట్లాడుతూ జాతీయ సేవా పథకం ద్వారా విద్యార్థులు పొందే ప్రయోజనాలను ఆయన వలంటీర్లకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన డ్రాయింగ్, ఫొటోగ్రఫీ పోటీల్లో విజయం సాధించిన వలంటీర్లకు అతిథులు మెమోంటోలు అందజేశారు. అలాగే మెగా వన మహోత్సవ కార్యక్రమంలో వలంటీర్లతో కలిసి అతిథులు మొక్కలను నాటారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డా.సురేశ్‌కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లవీణ జ్యోతి, గ్రామ పంచాయతీ కార్యదర్శి సలీమ్, వలంటీర్లు పాల్గొన్నారు.





మాట్లాడుతున్న ఇటికాల పురుషోత్తం



చుంచనకోట అడవిలో ఏర్పాటు చేసిన కెమెరాకు చిక్కిన పెద్దనక్క

## సిసి కెమెరాకు చిక్కిన పెద్దనక్క

**చేర్యాల, సెప్టెంబరు 16, ప్రభాతవార్త**

కొద్ది రోజులుగా మండలంలోని చుంచనకోట అడవిలో ఓ క్రూర జంతువు సంచరించి లేగదూడపై దాడి చేసి చంపేయడంతో అప్పటి నుండి ఫారెస్ట్ అధికారులు అడవిలో అక్కడక్కడ సీసీ కెమోరాలు అమర్చి ఏ క్రూర జంతువై ఉంటుందని విచరణ చేపడుతుండగా క్రమంలో మూడు రోజుల క్రితం అడవిలో అమర్చిన కెమోరాలో పెద్దనక్క కనిపించినట్లు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రాముడు తెలిపారు. గతంలో లేగదూడపై కూడా దాడి చేసి ఉండవచ్చని నాలుగు రోజుల క్రితం కూడా వీటి పాదముద్రలను కూడా గుర్తించినట్లు ఆయన తెలిపారు. చుట్టు పక్కల రైతులు ఎవరు కూడా అడవి ప్రాంతంలో పశువులను కట్టెసి ఉంచకూడదని తెలిపారు. అలాగే ఎవరికైన క్రూర మృగాలు కనిపిస్తే సమాచారం అందివ్వాలన్నారు.

వార్త కథనాలకు స్పందన

## ఫర్టిలైజర్ దుకాణాలపై ఉక్కుపాదం

### హుస్నాబాద్, అక్కన్నపేటలో షోకాజ్ నోటీసుల జారీ

**హుస్నాబాద్ రూరల్/అక్కన్నపేట, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త :**

హుస్నాబాద్ మండంలోని మన గ్రోమోర్ సెంటర్, అన్నదాత ఫర్టిలైజర్స్ నిర్వాహకులు టోకెన్లు ఉన్న రైతులకు కాకుండా ఇతర రైతులకు యూరియా బస్తాలు ఇచ్చారని వచ్చిన ఆరోపణల దృష్ట్యా మన గ్రోమోర్ సెంటర్, అన్నదాత ఫర్టిలైజర్స్‌కి ఎడిఎ మల్లయ్య ఆదేశాలమేరకు ఎవో వేల్పుల పూజ షోకాజ్ నోటీసులు అందజేసి వివరణ కోరారు. రైతులకు నేరుగా అందాల్సిన యూరియా పక్కదారి పడుతుందని 'వార్త'లో నాలుగు రోజులుగా వరుస కథనాలు వచ్చిన నేపథ్యంలో ఫర్టిలైజర్ దుకాణాలపై వ్యవసాయశాఖ అధికారులు మంగళవారం ఉక్కుపాదం మోపారు. ఈ నేపథ్యంలో హుస్నాబాద్, అక్కన్నపేట మండలంలోని గ్రోమోర్, రైతుమిత్ర ఫర్టిలైజర్‌తోపాటు మరో దుకాణానికి మండల వ్యవసాయ అధికారులు వేల్పుల పూజ, తస్లీమా సుల్తానాలు వేర్వేరుగా నోటీసులు అందజేశారు.



షోకాజ్ నోటీసు అందిస్తున్న దృశ్యం

# పర్యాటక కేంద్రంగా బైరాన్‌పల్లిని అభివృద్ధి చేయాలి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

**చేర్యాల, సెప్టెంబరు 16, ప్రభాతవార్త**

తెలంగాణ రైతాంగ పోరాటానికి వారసులమని చెప్పుకునేవారికి భూములు పంచే దమ్ముందా అని సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ ప్రశ్నించారు. అమరవీరుల సంస్మరణ సభ సందర్భంగా సిపిఎం ఆధ్వర్యంలో బైరాన్‌పల్లిలో సభను ఏర్పాటుచేయగా మంగళవారం పెద్దఎత్తున చేర్యాల నుంచి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చుక్క రాములు పాల్గొని మాట్లాడారు. మద్దూరు మండలంలోని వీర బైరాన్‌పల్లిని పర్యటకకేంద్రంగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. భూమి కోసం, భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం దున్నేవారికే భూమి కావాలని కమ్యూనిస్టు పార్టీ ఎర్రజెండా నాయకత్వంలో వీరోచిత పోరాటం చేసి భూస్వాముల నుంచి 10 లక్షల ఎకరాల భూములు గుంజి పేదలకు పంచిన ఘనత కమ్యూనిస్టులదన్నారు. ప్రజలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కల్పించారని అన్ని వర్గాల ప్రజలను ఐక్యం చేసి కులమతాలకతీతంగా నడిచిన గొప్ప పోరాటాల చరిత్రని తెలిపారు. బైరాన్‌పల్లి చరిత్ర వీరోచితమైన పోరాటల చరిత్రని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే ముందు ప్రజలకు అనేక వాగ్దానాలు ఇచ్చి మరిచిందని విమర్శించారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తే ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. అలాగే రాష్ట్రంలో ప్రజారాజ్యం స్థాపించే వరకు అలుపెరగని ఉద్యమాలు చేస్తామని అమరుల ఆశయాలను సాధిస్తామని అందుకు ప్రతి ఒక్కరూ పోరాటాలలో కలిసిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు ఉడుత రవీందర్, నాయకులు నక్కల యాదవరెడ్డి, కాముని గోపాలస్వామి, రాళ్లబండి శశిధర్, శెట్టిపల్లి సత్తిరెడ్డి, గొడ్డుబర్ల భాస్కర్, కొంగరి వెంకటమావో, ఆలేటి యాదగిరి, బండకింది అరుణ్ కుమార్, తాడూరి రవీందర్, బద్దిపడగ కృష్ణారెడ్డి, చొప్పరి రవికుమార్, అత్తిని శారద, అమ్ముల బాల నరసయ్య, దాసరి ప్రశాంత్, రాళ్లబండి నాగారాజు, పోతిరెడ్డి రాజు తదతరులు పాల్గొన్నారు.



బైరాన్‌పల్లికి చేర్యాల నుండి బైక్ ర్యాలీగా వెళ్తున్న సిపిఎం నాయకులు

## అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలి : సిపి డాక్టర్ అనురాధ

**సిద్దిపేట రూరల్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** అధికారులు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలని సీపీ డాక్టర్ బి.అనురాధ పోలీసు అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం పట్టణంలోని టూ టౌన్ పోలీసు స్టేషన్‌ను, ఎసిపి కార్యాలయాన్ని సందర్శించారు. పోలీసుస్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలను, సీజ్‌చేసిన వాహనాలను, రిసెప్షన్ రికార్డు, రైటర్ రూంను పరిశీలించారు. సిబ్బంది కిట్ ఆర్టికల్‌ను పరిశీలించి పోలీసు స్టేషన్‌లో మొక్క నాటారు. అనంతరం నూతనంగా మహిళా సిబ్బందితో బ్లూ కల్ట్స్ డ్యూటీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ డాక్టర్ బి. అనురాధ మాట్లాడుతూ పట్టణంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు, ప్రజాప్రతినిధులు, వ్యాపారస్తులు పోలీసుశాఖకు సహకరించాలన్నారు. ఆమె వెంట ఎసిపి రవీందర్‌రెడ్డి, టూ టౌన్ సిఐ ఉపేందర్, ఎస్‌బి సిఐ కిరణ్, ఐటికోర్ సిఐ శ్రీధర్‌గౌడ్, వన్‌టౌన్ సీఐ వాసుదేవరావు, రూరల్ సీఐఈ శ్రీను, ఎస్ఐలు ఆసిఫ్, శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.



రేషన్ బియ్యం తరలిస్తు పట్టబడ్డ లారీ

## రేషన్ బియ్యం పట్టివేత

**చౌటకూరు, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న లారీ(ఎంహెచ్ 22 ఏఏ 3921)ని పోలీసులు పట్టుకున్న సంఘటన మంగళవారం మండల పరిధిలోని తాడ్దానిపల్లి టోల్ ప్లాజా వద్ద చోటుచేసుకుంది. పుల్‌కల్ ఎస్ఐ ఎన్ విశ్వజన్ కథనం ప్రకారం... టోల్ ప్లాజావద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా అటుగా వచ్చిన లారీని తనిఖీ చేయగా లారీలో రేషన్ బియ్యం ఉన్నట్లు గుర్తించి లారీని అదుపులోకి తీసుకుని పుల్‌కల్ పోలీసు ఠాణాకు తరలించి పౌర సరఫరాల శాఖ అధికారులకు సమాచారం చేరవేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

## బెల్లం తరలిస్తున్న కారు పట్టివేత



బెల్లం స్వాధీనం చేసుకుంటున్న దృశ్యం

**హుస్నాబాద్ రూరల్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త :** ఉమ్మడి మెదక్ జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు హుస్నాబాద్ స్టేషన్ పరిధిలో ఎక్సైజ్ ఎస్ఐ దామోదర్ బృందం సోమవారం రాత్రి నిర్వహించిన రూట్ వాచ్‌లో హుస్నాబాద్ నుంచి రామవరం వెళ్లే దారిలో టాటా ఇండికా కారులో తరలిస్తున్న 180 కిలోల బెల్లం, 20 కిలలో పటికను స్వాధీనం చేసుకొని దిడిగం మనోజ్‌ను అదుపులోకి తీసుకున్నట్లు సీఐ పవన్ తెలిపారు. మనోజ్ గతంలో గుడుంబా తయారీదారులకు బెల్లం పటికను సరఫరా చేసిన కేసులో పట్టుబడగా బైండోవర్ చేసినట్లు తెలిపారు. బైండోవర్‌ను ఉల్లంఘించి తిరిగి బెల్లం, పటికను సరఫరా చేస్తూ పట్టుబడినట్లు తెలిపారు. పట్టివేతలో పాల్గొన్న ఎస్ఐ దామోదర్, కానిస్టేబుళ్లు ఆరిఫ్, రాజు, సతీష్, రజితను ఆయన అభినందించారు.

## జహీరాబాద్ రైల్వే స్టేషన్‌లో ప్రమాదం

### -రైలు ఎక్కుతూ ఒకరి మృతి.. దిగుతూ మరొకరికి గాయాలు

**జహీరాబాద్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** జహీరాబాద్ రైల్వే స్టేషన్‌లో మంగళవారం రైలు ప్రమాదం చోటు చేసుకుంది. వికారాబాద్ రైల్వే పోలీసుల కథనం ప్రకారం... షిరిడి తిరుపతి ప్రత్యేక రైలు జహీరాబాద్ రైల్వేస్టేషన్‌లో ఆగి తిరిగి వెళుతున్న క్రమంలో నియోజకవర్గంలోని ఝరాసంగం మండలం ప్యాలారం గ్రామానికి చెందిన తెనుగు నరసింహులు(55) రైలు దిగుతున్న క్రమంలో ప్రమాదావశాస్తు రైలు కింద పడటంతో అక్కడికక్కడే మృతి చెందాడన్నారు. అలాగే మహారాష్ట్ర ఔరంగాబాద్‌కు చెందిన అనిల్ కాద్కే(38) రైలు ఎక్కేందుకు యత్నిస్తూ ప్రమాదావశాస్తు కిందపడిపోవడం, రైలు ముందుకు కదలడంతో రెండు చేతులను విరిగిపోగా తీవ్ర గాయాలకు గురయ్యాడు. రైలు ప్రమాదంలో తీవ్ర గాయాలకు గురైన అనిల్ కాద్కేను మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వికారాబాద్ రైల్వే పోలీసులు పేర్కొన్నారు.

## అనుమానాస్పదస్థితిలో వ్యక్తి మృతి

**హత్నూర సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** హత్నూర మండలం చీక్ మద్దూరు చెరువులో పడి కుమ్మరి కృష్ణ అనుమానాస్పదస్థితిలో మృతి చెందాడని హత్నూర పోలీసులు తెలిపారు. మంగళవారం కుమ్మరి కృష్ణ (45) మిత్రులతో కలిసి స్థానిక చెరువు వద్ద మద్యం తాగి చెరువులో పడి అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడని అన్నారు. మృతుని భార్య ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు చెప్పారు. మృతుడికి లక్ష్మీ ్మ, విజయ ఇద్దరు భార్యలు, ఇద్దరు కూతుళ్ల, ఇద్దరు కుమారులు ఉన్నారని స్థానికులు తెలిపారు.

## కరెంట్ షాక్‌తో గేదె మృతి

**పాపన్నపేట, సెప్టెంబరు 16, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎల్లాపూర్లో కరెంట్ షాక్‌కు గురై ఓ గేదె మృతి చెందిన సంఘటన మంగళవారం జరిగింది. బాధిత వర్గాల కథనం ప్రకారం... గ్రామానికి చెందిన మంగన్న రవి గేదెను మేత కోసం గ్రామ శివారులోకి తీసుకెళ్లాడు. కాగా 11 కెవి లైన్ కండక్టర్ తెగి కిందపడటంతో, దానికి తగిలిన గేదె, కరెంట్ షాక్‌కు గురై మృతి చెందింది. దీని విలువ రూ.60 వేలు ఉంటుందని బాధితులు తెలిపారు. న్యాయం చేయాలని బాధితులు కోరారు.



మృతి చెందిన గేదె

## ఘనంగా హిందీ దివస్



విద్యార్థులు తయారుచేసిన వర్ణమాలను పరిశీలిస్తున్న దృశ్యం

**చిన్నశంకరంపేట, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:**
హిందీభాషా దినోత్సవాన్ని చిన్నశంకరంపేట పట్టణంలోని జడ్పి ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు హిందీ దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు హిందీభాషపై పాటలపోటీలను నిర్వహించి బహుమతులను అందించారు. విద్యార్థులు తయారుచేసిన హిందీ వర్ణమాల, కవితలు, చిత్రప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ ప్రదర్శనలను ప్రధానోపాధ్యాయులు దీప్లానాయక్ పరిశీలించారు.

## బాల్య వివాహాలను అరికడదాం




బాల్యవివాహాలపై అవగాహన కల్పిస్తున్న విజన్‌సంస్థ ప్రతినిధులు

**చిన్నశంకరంపేట, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:**
బాల్యవివాహాలను అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అని విజన్‌సంస్థ ప్రతినిధి యాదగిరి అన్నారు. మంగళవారం మిర్జాపల్లితండాలో బాల్యవివాహాలపై తండావాసులకు అవగాహన కల్పించారు. బాల్యవివాహాల వల్ల జరిగే అనర్థాలపై తల్లితండ్రులకు అవగాహన లేకపోవడం వల్ల చిన్నతనంలోనే పిల్లలకు వివాహాలు చేస్తున్నారన్నారు. బాల్యవివాహాలు జరుగుతున్నాయని తెలిస్తే 100కు గాని, లేదా చైల్డ్ లైన్ 1098కు గాని, తహసీల్దార్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్, పంచాయతీ కార్యదర్శులకు సమాచారం అందించాలని సంస్థ ప్రతినిధి యాదగిరి తెలిపారు.

## వర్షపు నీరు ఇలా.. చదువు సాగేదెలా..?



అనంతసాగర్ పాఠశాల ముందు డ్రైనేజీ నీరు

**నారాయణఖేడ్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:**
సోమవారం రాత్రి కురిసిన భారీవర్షానికి మండలంలోని అనంతసాగర్ గ్రామంలోని డ్రైనేజీ నీరు అన్ని ఉన్నత పాఠశాలల గ్రౌండ్‌లోకి చేరి విద్యార్థులను అసౌకర్యానికి గురిచేశాయి. అదేవిధంగా విద్యార్థుల ఆరోగ్యంపై తీవ్రప్రభావం పడే అవకాశం ఉందని, ఉన్నతాధికారులు ఈ విషయాన్ని గమనించి తగుచర్యలు తీసుకోవాలని కోరారు.

## అన్నివర్గాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**-మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌రావు**



మాట్లాడుతున్న మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌రావు

**చిన్నశంకరంపేట, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:**
అన్నివర్గాల ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మెదక్ శాసన సభ్యులు మైనంపల్లి రోహిత్‌రావు అన్నారు. మంగళవారం మండల పరిధి కామారంలో రూ.15లక్షలతో నిర్మించే సిసి రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపనచేశారు. అనంతరం కామారంతండాలో పర్యటించారు. వర్షాలు కురిసి దెబ్బతిన్న రహదారులకు ప్రత్యేకనిధులు అందించేలా కృషి చేస్తానన్నారు. పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండలాధ్యక్షుడు సాన సత్యనారాయణ, రాజిరెడ్డి, గోపాల్‌రెడ్డి, మోహన్‌నాయక్, మనోజ్, జనార్ధన్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మండలస్థాయి ఎస్‌జిఎఫ్ ఛాంపియన్‌గా నిలిచిన గురుకుల పాఠశాల



విద్యార్థులకు బహుమతులను అందజేస్తున్న.ఎంఈఓ తారాసింగ్

**నర్సాపూర్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:**
ఈనెల 1,2 తేదీలలో మండలస్థాయిలో జరిగిన ఎస్‌జిఎఫ్ క్రీడలు కబడ్డీ, కోకో వాలీబాల్ పోటీలలో నర్సాపూర్ గురుకులపాఠశాల విద్యార్థులు ప్రతిభను చూపారు. ప్రతిభచూపిన విద్యార్థులకు మంగళవారం ఎంఈఓ తారాసింగ్ ముఖ్యఅతిథిగా హాజరై ఆయన చేతులమీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కిషోర్‌రాయి, వైస్ ప్రిన్సిపాల్ బసవరాజ్ తదితరులు ఉన్నారు.

## సిఎం సహాయనిధి చెక్కు అందించిన పిసిసి ప్రధానకార్యదర్శి

**నారాయణఖేడ్, సెప్టెంబరు 16 ప్రభాతవార్త:**
నారాయణఖేడ్ నియోజకవర్గం జహీరాబాద్ ఎంపి సురేష్‌శెట్కార్ ఆదేశాల మేరకు నారాయణఖేడ్ నియోజకవర్గం మనూర్‌మండలం గ్రామానికి చెందిన మురళికి సిఎం సహాయనిధి నుండి మంజూరు అయిన రూ.60వేల చెక్కును పిసిసి ప్రధానకార్యదర్శి డాక్టర్ గిరిజాశెట్కార్ అందించారు. వారితో మాజీ ఎంపిటిసి రవి, గౌస్ తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకే శాండ్‌బజార్

**-ఇసుకబజార్‌ను, వైకుంఠధామాన్ని పరిశీలించిన కలెక్టర్ రాహుల్‌రాజ్**



ప్రభుత్వ ఇసుకబజార్‌ను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ తదితరులు

**నర్సాపూర్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:**
నర్సాపూర్ పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు జిల్లా ఇన్చార్జి మంత్రితో వివేక్ వెంకటస్వామి ప్రారంభోత్సవం చేసే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ తెలిపారు. మంగళవారం నర్సాపూర్ పట్టణంలో అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ ఆవరణలో ప్రభుత్వం ద్వారా ఏర్పాటుచేయనున్న ఇసుకబజార్‌ను, వైకుంఠధామాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నర్సాపూర్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ ఇసుకబజార్‌ను, వైకుంఠధామాన్ని పరిశీలించడం జరిగిందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు అందుబాటులో తక్కువధరకే నాణ్యమైన ఇసుక సరఫరా చేసేందుకే శాండ్ బజార్ ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం శాండ్ బజార్లో 1100 మెట్రిక్‌టన్నుల ఇసుక సిద్ధంగా ఉన్నట్లు టిజిఎండిసి ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీకాంత్ కలెక్టర్‌కు వివరించారు. అనంతరం వైకుంఠధామాన్ని పరిశీలిస్తూ సౌకర్యాల గురించి మున్సిపల్ కమిషనర్ శ్రీరామ్‌చరణ్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. కమ్యూనిటీ హెల్త్‌సెంటర్‌లో ఆకస్మిక తనిఖీనిర్వహించి, సిబ్బందిపనితీరు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, రోగులకు లభించే సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యున్నత నాణ్యతగల ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడంపై దృష్టిసారించిన నేపథ్యంలో, రోగులకు నిరంతరాయంగా, ప్రభావవంతమైన వైద్య సంరక్షణ లభించేలా చూడాలని వైద్య అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్, టిజిఎండిసి ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీకాంత్, మైనింగ్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**ఏరియా ఆసుపత్రిని పరిశీలించిన కలెక్టర్...**
నర్సాపూర్ ఏరియా ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ నిర్వహించి, సిబ్బంది పనితీరు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, రోగులకు లభించే సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యున్నత నాణ్యతగల ఆరోగ్య సంరక్షణ సేవలను అందించాలని వైద్య అధికారులను ఆదేశించారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి

**-తెలంగాణ ఉన్నత విద్యామండలి వైస్‌చైర్మన్ ఆచార్య ఇ.పురుషోత్తం**



కళాశాలభవనాన్ని పరిశీలిస్తున్న ఆచార్య ఇ.పురుషోత్తం, ప్రిన్సిపాల్

**నర్సాపూర్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:**
ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలంగాణ ఉన్నత విద్యామండలి వైస్‌చైర్మన్ ఆచార్య ఇ.పురుషోత్తం అన్నారు. మంగళవారం నర్సాపూర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఆయన సందర్శించారు. ఈసందర్భంగా, కళాశాలలోని అసంపూర్తిగా ఉన్న తరగతి గదుల నిర్మాణం, ఇతరసౌకర్యాలను వారు సమీక్షించారు. ప్రొఫెసర్ పురుషోత్తం కళాశాలలో విద్యానాణ్యత, మౌలిక సదుపాయాలు, విద్యార్థులకు అందుబాటులో ఉన్న సౌకర్యాలపై వివరణాత్మక చర్చలుజరిపి సమస్య పరిష్కారం కోసం సానుకూలంగా స్పందించారు. ఈనిర్మాణపనులు పూర్తయితే, విద్యార్థులకు మెరుగైన అధ్యయన వాతావరణం లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.హుస్సేన్ మాట్లాడుతూ, కళాశాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించేవిధంగా చూడాలని కోరారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సేవా మెంటార్ మోటివేటర్ డాక్టర్ రవితేజ, అధ్యాపకబృందం డాక్టర్ ఆదెప్ప, కె.రమేష్, ఖాజా ఆరిఫ్, డాక్టర్ బి.రవికుమార్, హేమంత్‌కుమార్, ఎస్.మహేందర్‌రెడ్డి, ఎస్.రాజు, రాములు, ఎ.జానకి, ఇతర బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## పిల్లలకు పోషణతోపాటు నాణ్యమైన విద్యను అందించడంపై శిక్షణ



రెండవ రోజు శిక్షణలో పాల్గొన్న అంగన్‌వాడీ టీచర్లు తదితరులు

**నర్సాపూర్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:**
అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లలకు మంచి పోషణతోపాటు నాణ్యమైన విద్యను అందించడంకోసం అంగన్‌వాడీ టీచర్లకు పోషణ భీ పడాయి భీ కార్యక్రమంలో భాగంగా రెండవరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. నర్సాపూర్‌లోని బాలికల ఉన్నతపాఠశాలలో రెండవరోజు శిక్షణలో నర్సాపూర్, కౌడిపల్లి, చిల్పూర్, శివంపేట సెక్టార్‌లోని టీచర్లకు ప్రొజెక్టర్ సహాయంతో శిక్షణ తరగతులను ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ కేంద్రంలోని పిల్లలకు పోషణతో కూడిన విద్యను ఎలా అందించాలో తెలియజేయడం జరిగింది. అంతేగాక పిల్లల పెరుగుదల మైలురాయి ఏవిధంగా అభివృద్ధి చెందుతాయో కూడా ఈకార్యక్రమం ద్వారా వివరించటం జరిగింది. అంగన్‌వాడీ పిల్లలకు పోషణతో పాటు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా ఈకార్యక్రమాన్ని నిర్వహించినట్లు నర్సాపూర్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ హేమ భార్గవి తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో తెలుసుకున్న విషయాలను తూచా తప్పకుండా పాటించి పిల్లల అభివృద్ధికి కృషి చేయాలని ఆమె అంగన్‌వాడీ టీచర్లకు సూచించారు. ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు, సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## తైబజార్ రద్దుచేయాలంటూ కమిషనర్‌కు బిజెపినాయకుల వినతి



తైబజార్ రద్దుచేయాలంటూ కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న బిజెపి నాయకులు

**నర్సాపూర్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:**
నర్సాపూర్ పట్టణంలో కొనసాగుతున్న తైబజార్‌ను రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం నర్సాపూర్ బిజెపి నాయకులు బిజెపి ఓబిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేష్‌గౌడ్, ఓబిసి జిల్లా ఉపాధ్యక్షుడు గుండం శంకర్, పట్టణ అధ్యక్షులు నీరుడి చంద్రయ్యల ఆధ్వర్యంలో బిజెపి నాయకులు మున్సిపల్ కమిషనర్ శ్రీరామ్‌చరణ్‌రెడ్డికి ఒక వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ నర్సాపూర్ పట్టణంలో తైబజార్ నిర్వాహకులు చిరువ్యాపారుల నుండి అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారని తెలిపారు. దీంతో చిరువ్యాపారులు తైబజార్‌కు డబ్బులు చెల్లించలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. అంతేగాక పట్టణంలో ఇసుకలారీలు ట్రాక్టర్లు నడుస్తుండగా తైబజార్ నిర్వాహకులు వారి జోలికి పోకుండా చిరువ్యాపారం చేసేవారిని వేధిస్తున్నారని అన్నారు. ఈమేరకు రామాయంపేట మున్సిపల్‌లో తైబజార్‌ను రద్దు చేసినట్లుగానే, నర్సాపూర్ పట్టణంలో తైబజార్‌ను రద్దుచేయాలని డిమాండ్‌చేస్తూ అధికడబ్బులు వసూలు చేస్తున్నవారిపై చర్యలుతీసుకోవాలని బిజెపి నాయకులు మున్సిపల్ కమిషనర్ శ్రీరామ్‌చరణ్‌రెడ్డికి ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో బిజెపి ఓబిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేష్‌గౌడ్, ఓబిసి జిల్లా ఉపాధ్యక్షులు గుండం శంకర్, బిజెపి పట్టణ అధ్యక్షులు నీరుడి చంద్రయ్య, బిజెపి పట్టణ ప్రధానకార్యదర్శి సంఘసాని రాజు, బోర్‌వెల్ రాంరెడ్డి పాల్గొన్నారు.

## బివిఆర్ఐటిలో జాతీయస్థాయి డెమక్స్ 2.0 హ్యాకథాన్ కార్యక్రమం



కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు, కళాశాల ప్రతినిధులు

**నర్సాపూర్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:**
నర్సాపూర్ సమీపంలోని మంగళవారం జాతీయస్థాయి 24 గంటల డెమోక్స్ 2.0 హ్యాక్‌థాన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమానికి టిసిఎస్ కన్సలెంట్ డెలివరీ లైఫ్ సెన్సెస్ హెడ్ దిబికర్ పాణిగ్రహి, డిజిటల్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మహదేవన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అంతేగాక ఈకార్యక్రమానికి వివిధరాష్ట్రాల నుండి 132 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీప్రసాద్, ఐటి విభాగాధిపతి దశరథరామయ్య, సిఎస్బిఎస్ విభాగాధిపతి, హ్యాకథాన్ కన్వీనర్ డెమోక్స్ 2.0 ప్రాముఖ్యతను వివరించారు. సిఎస్‌బిఎస్ విభాగ అధ్యాపక సభ్యులు ఈకార్యక్రమాన్ని నిర్వహించడంలో కీలకపాత్ర పోషించారు. ఈసందర్భంగా కళాశాల యాజమాన్యం కళాశాల డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీప్రసాద్, ప్రిన్సిపల్ సంజయ్ దుబే, మేనేజర్ బాపిరాజు, అశోక్‌రెడ్డి, సురేష్‌లతో మొత్తం సిబ్బందికి, ఈకార్యక్రమం విజయవంతం చేయడానికి సహకరించినందున హ్యాక్‌థాన్ కన్వీనర్ డాక్టర్ భీమా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రతినిధులు సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసిన మైనంపల్లి హనుమంతరావు, ఆంజనేయులుగౌడ్ తదితరులు

**నర్సాపూర్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:**
హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాసంలో మంగళవారం కాంగ్రెస్ నాయకులు మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణలతోపాటు కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రిని శాలువాతో సత్కరించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మెదక్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహరచనపై చర్చించారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించి మెదక్ జిల్లా పరిషత్‌ను సాధించుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్‌లు మెదక్ జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులకు నిధులు, విద్యుత్‌స్తంభాలు, విద్య, వైద్యంపై జిల్లాకు ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. అదేవిధంగా మెదక్ జిల్లా రాజన్న సిరిసిల్ల జోన్‌లో ఉండటంవల్ల నిరుద్యోగులు, విద్యార్థులు ప్రభుత్వం చేపట్టే నియామకాలు, ఉద్యోగుల పదోన్నతులలో తీవ్రంగా నష్టపోతున్నారని వివరించారు, ఈమెదక్ జిల్లాను సిరిసిల్ల జోన్ నుండి చార్మినార్ జోన్‌లో కలపాలని ముఖ్యమంత్రికి వినతి చేశారు. ఇందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు గ్రామస్థాయిలో ప్రతి ఇంటికీ చేరేలా కార్యకర్తలు కృషి చేయాలని, అదేవిధంగా జిల్లాలో పార్టీ ఐక్యతను పెంపొందించి ప్రజాసమస్యల పరిష్కారం కోసం అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## దీక్షాపరులకు బట్టలు అందచేసిన మాజీ జడ్పిటిసి

**పుల్‌కల్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:**
భవానీమాత సేవాలాల్ మహారాజ్ దీక్షలు పూనే భక్తులకు మాజీ జడ్పీటిసి సభ్యులు రాజు రాథోడ్ బట్టలను అందచేశారు. విజయదశమి లలిత పంచమిని పురస్కరించుకుని బంజారా గిరిజనులు స్వీకరించే భవాని మాత సేవాలాల్ దీక్షలను ఆల్ ఇండియా బంజారా లంబాడా శక్తి సహా కార్యదర్శి విఠలమాల చేతుల మీదుగా నాగల్‌గిద్ద మండల మాజీ జడ్పీటిసి సభ్యులు, బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజు రాథోడ్ మంగళవారం మండల పరిధిలోని విఠల్ నాయక్ తండాలో 11 రోజుల దీక్షను స్వీకరించిన భక్తులకు, ఉమ్మడి మెదక్ జిల్లాలోని ఆయా తండాలలో దీక్షలు స్వీకరించిన 2 మంది దీక్షపారులకు రాజు రాథోడ్ బట్టలను అందచేసి తన భక్తిని చాటుకున్నారు. కార్యక్రమంలో డిఆర్‌డిఏ డైరెక్టర్ బాల్‌సింగ్, ఏడిఆర్‌వి గోవర్ధన్ నాయక్, గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్‌నాయక్, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు రాజేందర్ నాయక్, రాజు నాయక్, రవీందర్ నాయక్, సంతోష్, శివాజీ, జగదీష్, రమేష్, రాంచందర్, మోతిలాల్, సురేష్, సుధీర్ పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన దృశ్యం

**చిన్నశంకరంపేట, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:**
ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన సూరారంపాఠశాల కాంప్లెక్‌పరిధిలో ఉపాధ్యాయులను కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సాయిరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం సన్మానించారు. జిల్లాస్థాయిలో మనీష్‌రెడ్డి, చంద్రశేఖర్, నవిత, మండల స్థాయిలో రవి, శ్రీనివాస్, లలిత, రాజు, సంతోష్‌లను సన్మానించి, జ్ఞాపికలను అందించారు. కార్యక్రమంలో ధర్పల్లి, చందంపేట ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రావు, శ్రీనివాస్ ఆయాపాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వాగ్దానాలను అమలుచేయాలి

**పెంచుతామన్న ఫింఛన్ల రూపాయలు పెంచి ఇవ్వాలి**
**సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు భాస్కర్**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:**
రాష్ట్రంలో కాంగ్రెస్‌ప్రభుత్వం ఎన్నికలముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని, పెంచుతామన్న ఆసరా పింఛన్ల రూపాయలు పెంచి ఇవ్వాలని సిపిఎం రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద జిల్లా సిపిఎం కార్యదర్శి పి.సత్యం ఆధ్వర్యంలో పేదలకు, వికలాంగులకు, వితంతులకు, వృద్దులకు, ఒంటరిమహిళలకు, వివిధవర్గాలవారికి ఇస్తున్న పింఛన్లు పెంచి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ధర్నా జరిగింది. జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో సిపిఎం నాయకులు జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో ఎన్‌పిఆర్‌డి రాష్ట్ర అధ్యక్షులు వెంకట్, సిపిఎంజిల్లా కార్యదర్శి వర్గసభ్యులుఏ.అశోక్,జె.చంద్రశేఖర్, కోమటిరవి, ఏం.వినోద, మీసాల శ్రీనివాస్, ఐ.రాజశేఖర్,జిల్లా కమిటీ సభ్యులు ఎన్.శ్రీనివాస్, రాథోడ్ సంతోష్, లింగస్వామి, నరేశ్, లక్ష్మణ్, సబిత,ఎం.శంకర్,నాయకులు గణేశ్, మంగ, స్వామి, రమేశ్, ఎం.కిష్టప్ప, నాయకులు, కార్యకర్తలు, పేదలు,మహిళలు పాల్గొన్నారు.

## మళ్లీ కాంగ్రెస్ పార్టీదే అధికారం

**చేవెళ్ల, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:**
రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్ పార్టీనే అధికారంలోకి రావడం ఖాయమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. మంగళవారం చేవెళ్ల మండల ముడిమ్యాల గ్రామంలోని బిఆర్ఎస్ నాయకులు సుమారు వంద మంది ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్‌ల సమక్ష్యంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధినిచూసి ఇతరపార్టీలనేతలు కాంగ్రెస్‌లో చేరుతున్నారన్నారు. బిఆర్ఎస్ నుండి ముడిమ్యాల గ్రామానికి చెందిన నాయకులు వై.సుధాకర్, జనార్ధన్, యాదయ్య, వెంకటయ్య, సామయ్య, అబ్దుల్ నబి, అబ్దుల్ హాఫీజ్, సామయ్య, శంకర్, ధన్‌రాజ్, ఈ.రాజు, వై.జంగయ్య, జె.నరేష్, సురేష్, వేణు, దీపక్, మహేందర్, ఉదయ్, గోవర్దన్‌రెడ్డి, రాముని, సిహెచ్ కరుణాకర్, దయాకర్, మధు, శ్రీకాంత్, పవన్, డేవిడ్, దర్శన్, శ్రీరాం, రాము, సన్ని తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో మండల మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు పడాల ప్రభాకర్, బిసి సెల్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపిటిసిలు స్వరూప, సుమలతసాయినాథ్, సీనియర్ నాయకులు హరికిషన్‌రెడ్డి, వార్డు సభ్యులు జి.నర్సింలు, దుర్గేష్, సహకార సంఘం డైరెక్టర్ పడాల రాములు, జంగారెడ్డి, సత్యనారాయణ, పడాల మహేందర్, జనార్దన్, మైనార్టీనాయకులు వాజీద్, లీడ్ ఇండియా శ్రీనివాస్‌రెడ్డి, సిహెచ్ గోపాల్, సాయిలు, రామచంద్రయ్య, రవి, భాస్కర్, సునీల్, సంజీవ, మల్లేష్, ఎండి నయిమ్, భాఖామీయా, హైమద్, హనిఫ్, చిరంజీవి, పడాల బాబుకుమార్, భాస్కర్, బూర్ల నిరంజన్, ప్రవీణ్, మల్లప్ప, దినేష్‌రెడ్డి, భరత్‌రెడ్డి, రామచంద్రయ్య, లక్ష్మయ్య పాల్గొన్నారు.

## ఆమనగల్లులో ఆకట్టుకున్న టిఎల్ఎం మేళా

**ఆమనగల్లు, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:**
ఆమనగల్లు మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం నిర్వహించిన మండల స్థాయి టిఎల్ఎం మేళా చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. ఉపాధ్యాయులు, విద్యార్థులు తయారు చేసిన వస్తువులను మేళాలో ప్రదర్శించి వాటిని ఆకట్టుకునే విధంగా విశ్లేషించారు. మండల విద్యాధికారి పాండు అధ్యక్షతన జరిగిన మేళా కార్యక్రమంకు విశేషస్పందన లభించింది. స్థానిక ఎంపిడిఓ కుసుమమాధురి, మున్సిపాలిటి కమిషనర్ శంకర్‌నాయక్‌తోపాటు పలు రంగాల ప్రముఖులతోపాటు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయబృందాలు హాజరై మేళాను తిలకించారు. తరగతి గదిలో విద్యార్థులకు అర్థమయ్యే బోధనపద్ధతులతో రూపొందించిన చార్ట్స్, వాల్‌పేపర్స్, వస్తువులు తిలకించారు. టిఎల్ఎంమేళా సందర్భంగా పాఠశాలలో ఆవరణలో పండగ వాతావరణం సంతరించుకుంది. అనంతరం పాఠశాల ఆవరణలో టిఎల్ఎంమేళా ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో టిఎల్ఎం మేళా ఆవశ్యకత, విశేషం గురించి వివరించారు. కార్యక్రమంలో ప్రభుత్వ బాలికల ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రామలక్ష్మి, ప్రముఖ సంఘ సేవకులు పాపిశెట్టి రాము, ఉపాధ్యాయులు కసిరెడ్డి అశోక్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## చదువుతో పాటు క్రీడలు ముఖ్యం

**మేడ్చల్ జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి**

**శామీర్‌పేట, సెప్టెంబరు 16, ప్రభాతవార్త**
చదువుతోపాటు క్రీడలు ముఖ్యమని, విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలని మేడ్చల్ జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి సూచించారు. మంగళవారం శామీర్‌పేట మండలపరిధిలోని శాంతినికేతన్ విద్యాలయంలో 69వ ఎస్‌జిఎఫ్ శామీర్‌పేట జోనల్ స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించి జిల్లాకు క్రికెట్ క్రీడాకారులను ఎంపికచేశారు. ఈ సందర్భంగ క్రికెట్‌పోటీలను జోనల్‌సెక్రటరీ జి.సత్తిరెడ్డితోకలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగ జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని, చదువులకు మాత్రమే ప్రాముఖ్యతను ఇస్తూ క్రీడలను మొబైల్‌ఫోన్లకు పరిమితం చేస్తున్నారని, దీని వల్ల మానసిక వత్తిడికి యువత తట్టుకోలేక పోతున్నారన్నారు. విద్యార్థులు క్రీడారంగంలో రాణించాలని, పాఠశాలకు,తల్లిదండ్రులకు పేరుప్రతిష్టలు తీసుకరావాలన్నారు. జోనల్ సెక్రటరీ జి.సత్తిరెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం జిల్లా స్థాయి అండర్-17లో మొదటి స్థానం సాధించామని, అదేవిధంగ ఈసారి కూడ అండర్-14, అండర్-17లోనూ రాణించేలా కృషి జరుగుతుందని ప్రతి ఒక్క క్రీడాకారుడు లక్ష్యంతో ముందుకువెళ్లాలని సూచించారు. దీనిలో ఎంపికైన క్రీడాకారులు మేడ్చల్ జిల్లాస్థాయిలో జరిగే క్రికెట్ పోటీల్లో పాల్గొంటారని అన్నారు. శాంతినికేతన్ విద్యాలయ ప్రిన్సిపల్ దీపక్‌రతన్, వ్యాయామ ఉపాధ్యాయులు మదన్‌మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పచ్చిమట్ల స్వామిగౌడ్

## అర్ధరాత్రి అక్రమ అరెస్టులు సరికాదు

**కొమురవెల్లి, సెప్టెంబరు 16, ప్రభాతవార్త :** గౌడ్‌ల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం చేస్తున్న మోకుదెబ్బ జాతీయ అధ్యక్షుడు, తెలంగాణ గౌడ సంఘాల జెఎసి రాష్ట్ర చైర్మన్ అమరవేణి నరసగౌడ్‌ను అక్రమంగా అరెస్టు చేయడం సిగ్గుచేటని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ జిల్లా అధ్యక్షుడు పచ్చిమట్ల స్వామిగౌడ్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎన్ని అక్రమ అరెస్టులు చేసినా గౌడ్‌ల హక్కుల సాధనకు ప్రతినిత్యం పోరాటం చేస్తామన్నారు. నిజామాబాద్ జిల్లా ఎర్గట్ల మండలం తాళ్లరాంపూర్‌లో గౌడ కులస్తులపై జరిపిన దాడికి స్పందించిన నరసగౌడ్‌ను నిర్మల్‌లోని దివ్యానగర్‌లో అతని నివాసంపై 10 మంది పోలీసు బృందం దాడి చేశారని తెలిపారు. నరసగౌడ్‌ను అక్రమంగా వేధింపులకు గురిచేసిన నిర్మల్ టౌన్ సీఐపై చర్యలు తీసుకవాలని ఆయన డిమాండ్ చేశారు. నరసగౌడ్ అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నటునఆయన తెలిపారు. సమావేశంలో నర్సింహులు, గుడికి రమేష్‌గౌడ్, ఐలేని గౌడ్, బానుగౌడ్, కృష్ణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### బీరంగూడ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు విజయకేతనం



విజేతగా నిలిచిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

**అమీన్‌పూర్, సెప్టెంబరు 16 ప్రభాతవార్త :** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల బీరంగూడ విద్యార్థులు విజయ కేతనాన్ని ఎగురవేశారు. కుమారి మోనిక 55 కేజీ వెయిట్ కేటగిరిలో వుషు ఫైట్ లో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానాన్ని పొంది రాష్ట్ర స్థాయికి ఎంపిక కాబడినది. కుమారి రిత్విక జిల్లా స్థాయి అండర్ 14 షటిల్ బ్యాడ్మింటన్ విభాగంలో ప్రథమ స్థానాన్ని పొంది రాష్ట్ర స్థాయికి ఎంపిక కాబడినది. కుమారి అశ్విని 45 కేజీ వెయిట్ వి భాగంలో విభాగంలో జిల్లా స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపిక కాబడినది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.

### కల్లుగీత కార్మికులపై దాడి చేసినవారిని శిక్షించాలి



మాట్లాడుతున్న కల్లుగీత కార్మిక సంఘం నాయకులు

**సంగారెడ్డి మున్సిపాలిటీ, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** కల్లుగీత కార్మికులకు ఉపాధి కలిగించే చెట్లను నరికేయడం చట్టప్రకారం నేరం అన్నందుకు నిజామాబాద్ జిల్లా తాళ్ల రాంపూర్ గ్రామంలోని గౌడ కులానికి సంబంధించిన వారిపై దౌర్జన్యంగా దాడి చేసిన పెత్తందారులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షి ంచాలని కల్లుగీత కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నడిమింటి ఆశన్న గౌడ్ మంగళవారం సంగారెడ్డి లో విలేకరులతో మాట్లాడుతూ డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని అక్కడ శాంతి భద్రతలు కాపాడాలి. గౌడులకు రక్షణ కల్పించాలి డిమాండ్ చేశారు. సమావేశంలోకల్లు గీత కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నడిమింటి ఆశన్న గౌడ్ ,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్న గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ రమేష్ గౌడ్, సంగారెడ్డి మండలాధ్యక్షులు కళాలి శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి హరీష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

### దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు విజయవంతం చేయాలి

**గజ్వేల్ టౌన్, సెప్టెంబరు 16 (ప్రభాతవార్త):** పట్టణంలోని శ్రీమహంకాళి అమ్మవారి ఆలయంలో నిర్వహించే దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు విజయ వంతం చేయాలని పురోహితులు నందబాలశర్మ అన్నారు. మంగళవారం వారు మాట్లాడుతూ మహంకాళి అమ్మవారి ఆలయంలో ఈనెల 22వ తేదీ నుండి అక్టోబర్ 3వ తేదీ వరకు శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. శరన్నవరాత్రుల్లో అమ్మవారికి ప్రతిరోజు విశేష పూజలు నిర్వహించడంతో పాటు పూజల్లో పాల్గొనే భక్తులకు తీర్థప్రసాదాలను అందజేయడం జరుగుతుందన్నారు. భక్తుల ఇలవేల్పుగా మారిన శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దాతల సహకారంతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ఇంకా ఎవరైనా దాతలు ఉంటే ఆలయ కమిటీ సభ్యులను సంప్రదించి ఆలయ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

### తహసీల్దార్‌ను సన్మానించిన బిజెపి నాయకులు



తహసీల్దార్‌ను సన్మానిస్తున్న బిజెపి నాయకులు

**గజ్వేల్ టౌన్, సెప్టెంబర్ 16 (ప్రభాతవార్త):** తహసీల్దార్ శ్రవణ్ కుమార్‌ను మంగళవారం బిజెపి గజ్వేల్ మండల అధ్యక్షుడు పంజాల అశోక్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి బారు అరవింద్, ఉపాధ్యక్షులు ప్రభాకర్, శాతం స్వామిలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం రైతులకు, ప్రజలకు అందుబాటు లో ఉంటూ విశేష సేవలు అందిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్న తహసీల్దార్ శ్రవణ్‌కుమార్‌ను వారి జన్మదినం సందర్భంగా సన్మానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మురాడి లక్ష్మణ్, గడ్డం నవీన్, పొట్టి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

### అక్రమ అరెస్ట్ అప్రజాస్వామికం: రేఖగౌడ్

**గజ్వేల్, సెప్టెంబరు 16 (ప్రభాతవార్త):** అర్ధరాత్రి అక్రమ అరెస్టు చేయడం అప్రజాస్వామికమని గౌడ సంఘం మహిళా నాయకురాలు, రాష్ట్ర మోకుదెబ్బ వర్కింగ్ ప్రెసిడెంట్ బాలగోని రేఖగౌడ్ అన్నారు. మంగళవారం గజ్వేల్‌లో ఆయన మాట్లాడుతూ ఇటీవల నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండలం తాళ్ల రాంపూర్ గ్రామంలో గౌడ కులస్తులపై విడిసి జరిపిన దాడిపై స్పందించిన మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు, తెలంగాణ గౌడ సంఘాల జేఏసి రాష్ట్ర చైర్మన్ అమరవేణి నర్సాగౌడ్‌ను నిర్మల్ జిల్లా కేంద్రంలోని దివ్యనగర్‌లో అర్ధరాత్రి అరెస్టు చేయడం ఖండిస్తున్నామని అన్నారు. గౌడ సమాజానికి అండగా నిలవాల్సిన ప్రభుత్వం గౌడ కులస్తులను బెదిరిస్తూ పోలీసులతో అక్రమ అరెస్టులు చేయించడం మానుకోవాలని హితవు పలికారు. తక్షణమే దాడికి పాల్పడిన వారిని అరెస్టు చేయాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# 'తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పండుగ వాతావరణలో జరుపుకోవాలి'

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

సెప్టెంబర్ 17 ముమ్మాటికి తెలంగాణ విమోచన దినోత్సమే అని బిజెపి రాష్ట్ర నాయకురాలు ఆకుల విజయ అన్నారు. జిల్లా కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో మంగళవారం బిజెపి జిల్లా అధ్యక్షులు బైరి శంకర్‌ముదిరాజ్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పండుగ వాతావరణంలో జరుపుకోవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 17 విమోచన దినోత్సవంపై బిఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నాయని మండిపడ్డారు. అధికారంలోకి వస్తే సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తాని చెప్పిన కెసిఆర్ పదేళ్ల అధికారంలో ఉన్నా పట్టించుకోలేద న్నారు. సిఎం రేవంత్‌రెడ్డి మాయమాటలతో ప్రజలను మోసంచేయడమే పనిగా పెట్టుకున్నారని తెలిపారు. కాంగ్రెస్ సర్కార్‌కు విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించే ధైర్యం లేదా అని ప్రశ్నించారు. ఆపరేషన్ పోలో పేరిట పోలీసు యాక్షన్ చేపట్టిన సర్దార్ వల్లభాయ్‌పటేల్ ధీరత్వంతో భారత సైన్యం చేతిలో ఓడిన నిజాం 1948 సెప్టెంబర్ 17న లొంగిపోవడంతో తెలంగాణకు స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. కర్ణాటక, మహారాష్ట్రలో కలిసిన జిల్లాల్లో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా విమోచన దినోత్సవాలు నిర్వహిస్తున్నాయని గుర్తు చేశారు. బిజెపి రాష్ట్రంలో అధకారంలో ఉన్నా లేకున్నా విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తుం దని చెప్పారు.



మాట్లాడుతున్న బిజెపి నాయకురాలు విజయ

సమావేశంలో పార్టీ నాయకులు చింత సంతోష్, గుండ్ల జనార్ధన్, కాసనగొట్టు సంతోష్, చెంది సత్యనారాయణ, జ్యోతి, సంతోష్, గందె సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



సిఎం రేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి సత్కరిస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి హరికృష్ణ

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

### కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ

**సిద్దిపేట రూరల్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సిద్దిపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ రెపరెపలాడించాలని సిఎం రేవంత్‌రెడ్డి సూచించినట్లు నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి పూజల హరి కృష్ణ తెలిపారు. మంగళవారం మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావుతోతో కలిసి హైదరాబాద్‌లో సిఎం రేవంత్‌రెడ్డి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా పేదల, రైతుల, మహిళల, విద్యార్థుల, యువత సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ పార్టీని నియోజకవర్గంలో మరింత బలోపేతం చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని సిఎం రేవంత్‌రెడ్డి సూచించినట్లు తెలిపారు. అనంతరం నియోజకవర్గ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో గత కొంత కాలంగా జరుగుతున్న పరిణామాలను సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. పార్టీలో అంతర్గత విభేదాలపై పార్టీ అధిష్టానం చేసుకుంటుందని అవేమి పట్టించుకోవద్దని అండగా తాను నిలబడుతానని సిఎం చెప్పినట్లు తెలిపారు.సిఎం రేవంత్‌రెడ్డి పిలుపుతో స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా సైనికుల్లా ముందుకు సాగుతామన్నారు.

### ఎల్లమ్మగూడలో ఉచిత పశు వైద్య శిబిరం

**హత్నూర, సెప్టెంబరు 16 ప్రభాతవార్త:** మండలం పరిధిలోని ఎల్లమ్మ గూడ గ్రామంలో మంగళవారం ఏషన్ పెయింట్ వారి ఆర్థిక సహకారంతో దాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పశువైద్య శిబిరం నిర్వహించారు. రైతులు బర్రెలను, దూడలను ఆవులు, మేకలు గొర్రెలను క్యాంపు వద్దకు తీసుకొచ్చి ఉచితం పశు వైద్య సేవలను పొందారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారులు డాక్టర్ సంధ్యారాని,డాక్టర్ హేమలత, సిబ్బంది సంగమేష్, నాగేష్ మరియు దాన్ ఫౌండేషన్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సాయి శంకర్ అసోసియేట్స్ సిద్దేశ్వర్, శేఖర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

### నేటి నుంచి కట్ట మైసమ్మ వార్షికోత్సవ వేడుకలు

**మర్కుక్, సెప్టెంబరు 16 (ప్రభాతవార్త):** మండలకేంద్రంలోగల కట్ట మైసమ్మ తల్లి ప్రథమ వార్షికోత్సవ వేడుకలు బుధవారం నుండి ప్రారంభం కానున్నాయి. తెల్లవారుజాము నుంచే కట్ట మైసమ్మకు ప్రత్యేక పూజలతో పాటు అభిషేకాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. వార్షికోత్సవ వేడుకల్లో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని అమ్మవారి దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి ఆశీస్సులు పొందాలని కోరారు.

### పెద్దచెరువు మత్తడి దూకడంతో గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

**చిన్నకోడూరు, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త :**

మండల కేంద్రంలోని పెద్ద చెరువు మత్తడి దూకడంతో కాంగ్రెస్ పార్టీ ఫిషర్ మెన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటేష్ గంగపుత్రులు, గ్రామస్తులతో కలిసి మంగళవారం చెరువును పరిశీలించారు. అనంతరం చెరువు మత్తడి దూకుతుండడంతో గంగమ్మ తల్లికి పసుపు,కుంకుమ, పువ్వులతో ప్రత్యేక పూజలుచేసి ప్రజలు సుభిక్షంగా ఉండాల న్నారు. పాడి పంటలు సమృద్దిగా పండాలని కోరారు. పెద్దచెరువు మత్తడి దూకుతుండడంతో సాగు నీటికి, చేపల పెంపకానికి ఇబ్బంది ఉండదన్నారు. పెద్దచెరువు మత్తడి దూకుతుండడంతో రైతులు, గ్రామస్తులు సంతోషంగా వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కొలను గణేష్, గుడుమల్ల మల్లేశం, గంగపుత్ర సంఘం సభ్యులు పంపరి రాజేష్, సామేల్, విక్రమ్‌కుమార్, మేర వెంకటేష్, ఉన్నారు.



చెరువును పరిశీలిస్తున్న గుండు వెంకటేష్, గంగపుత్రులు



మాట్లాడుతున్న బిజెపి నాయకులు

### నేడు బిజెపి ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు

**గజ్వేల్, సెప్టెంబరు 16 (ప్రభాతవార్త):** గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 17వ తేదీ బుధవారం తెలంగాణ విమోచన దినోత్సవం, ప్రధాని నరేంద్రమోడి జన్మదినం, విశ్వకర్మ జయంతి వేడుకలను నిర్వహించడం జరుగుతుందని గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, సేవ పక్వాడ్ జిల్లా కన్వీనర్, మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్, బిజెపి పట్టణ అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్ యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం వారు మాట్లాడుతూ బుధవారం ఉదయం పట్టణంలోని శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయంలో నరేంద్రమోడి పుట్టిన రోజు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని, అనంతరం ఇందిరాపార్కు చౌరస్తా వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ ఉంటుంద న్నారు. అలాగే మోడి జన్మదినం సందర్భంగా స్థానిక కోల అభిరాం గార్డెన్‌లో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో 75 యూనిట్ల రక్తదానం చేయడంతో పాటు ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా పలువురు విశ్వకర్మలను సన్మానించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పంజాల అశోక్‌గౌడ్, గజ్వేల్ కో–కన్వీనర్ సురేష్, మాజీ కౌన్సిలర్ సుభాష్‌చంద్రబోస్, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు నత్తి శివకుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి నరసింహ, మండల ప్రధాన కార్యదర్శి బారు అరవింద్, నాయకులు అయిల మహేందర్, కాసమైన సందీప్‌కుమార్, సాయి తదితరులు పాల్గొన్నారు.

### తాగునీటి సమస్య పరిష్కారానికి సమీక్షా సమావేశం

### పాల్గొన్న టిజిఐఐసి చైర్మన్ నిర్మలజగ్గారెడ్డి



సమీక్ష సమావేశంలో పాల్గొన్న టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి

**సంగారెడ్డి మున్సిపాలిటీ, సెప్టెంబరు 16, ప్రభాతవార్త :** సంగారెడ్డి నియోజక వర్గంలోని మండలాలలో నీటి ఎద్దడి నివారణకు అవసరమైన చర్యలు చేపట్టేందుకు మున్సిపల్, పబ్లిక్ హెల్త్, అర్‌డబ్ల్యుఎస్, ఇరిగేషన్ అధికారుల తో టిజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, జగ్గారెడ్డి మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజవర్గం మండలాలతో పాటు సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీలలో తాగునీటి ఇబ్బందులు రాకుండా రాబోయే 50 సంవత్సరాలకు అనుగుణంగా ప్రతిపాదన సిద్ధం చేయాలని అధికారులకు వారు సూచించారు. వచ్చే నెల 15 తారీకు లోపు సంగారెడ్డిలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ఉంటుందని అన్నారు.తాళ్ళపల్లి నుండి పైప్ లైన్ నిర్మాణానికి నిధుల కోసం మంత్రి సీతక్కకు మితిపత్రం ఇవ్వనున్నట్లు వారు తెలిపారు.

### సొంత నిధులతో చెరువుకట్ట మరమ్మతులు

**ఆమనగల్లు, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:** పదవీ కాలం ముగిసినా ప్రజలకు సేవ చేయాలనే ఆశయంతో సొంత నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ ప్రజల మన్ననలను పొందుతున్న మాజీ సర్పంచ్ మరో గ్రామాభివృద్ధి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దాదాపు 3లక్షల నిధులు వెచ్చిస్తూ చెరువుకట్టతోపాటు దసరాపండగా పురష్కరించుకుని మట్టితో గ్రామ అంతర్గత రోడ్లను గుంతులు పూడ్చే కార్యక్రమం మంగళవారం చేపట్టారు. వివరాలలోకి వెళితే... మండల పరిధిలోని శెట్టిపల్లి గ్రామతాజామాజీ సర్పంచ్ ఎగిరిశెట్టి గోదాదేవిసత్యం పదవితో సంబంధంలేకుండా గ్రామంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలనుకొనసాగిస్తున్నారు. శెట్టిపల్లి గ్రామంనుండి ఫిరోజ్‌నగర్, శెట్టిపల్లి నుండి పీర్లగుట్ట రోడ్డును బస్సుల రాకపోకలకు అనువు గా మార్చేందుకు రోడ్లను అభివృద్ధి పరిచారు. అలాగే గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నుండి ముద్విన్ ఎక్స్ రోడ్డు వరకు ఫిరోజ్‌నగర్ గ్రామం హద్దుల వరకు మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.



సింగూరు ప్రాజెక్టు

# సింగూరుకు తగ్గని వరద ప్రవాహం

### -ఇన్‌ఫ్లో 46688, ఓట్ ఫ్లో 50751 క్యూసెక్కులు

### -6 గేట్లు ఎత్తి దిగువకు మంజీర జలాశయానికి నీరు

**పుల్‌కల్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** సింగూరు ప్రాజెక్టుకు వరద ప్రవాహం పోటేత్తుతూనే ఉంది. ప్రాజెక్టు ఎగువ ప్రాంతాలైన కర్ణాటక, మహారాష్ట్ర నుంచి భారీఎత్తున వరదనీరు వచ్చి ప్రాజెక్టులోకి చేరుతుండటంతో సోమవారం 3 గేట్లు ఎత్తి వరద నీటిని దిగువకు వదిలిన విషయం పాఠకులకు విధితమే. మంగళవారం ప్రాజెక్టులోని వరద నీరు ఉదృతంగా రావడంతో 3,4,5,8,9,10 క్రస్ట్ గేట్లు ఎత్తి వరదను మంజీర జలాశయానికి వదులుతున్నారు. ప్రాజెక్టులోకి ఇన్‌ఫ్లో 47778 క్యూసెక్కులు వస్తుండగా ఔట్ ఫ్లో 50751 క్యూసెక్కులు, జల విద్యుత్ ఉత్పత్తికి గేట్ గుండా 1849 క్యూసెక్కులు, ఎడమ కాలువకు 120 క్యూసెక్కులు, హెడ్‌ఎండిడబ్ల్యు 80, మిషన్ భగీరథకు 70 క్యూసెక్కులు, 390 క్యూసెక్కులు ఆవిరి అవుతుండగా మొత్తం ఔట్ ఫ్లో 50751 క్యూసెక్కులుగా నమోదయింది. తాజాగా ప్రాజెక్టులో 520730 మీటర్లకు 17.313 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్లు ప్రాజెక్టు అధికారులు వివరించారు.

### ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సత్కారం

**కొమురవెల్లి, సెప్టెంబరు 16, ప్రభాతవార్త :** జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల వనరుల కేంద్రం కొమురవెల్లిలో మండల విద్యాధికారి బి.రమేష్ అధ్యక్షతన వివిధపాఠశాలల నుంచి ఎంపిక చేసిన ఉత్తమ ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. మర్రిముచ్చాల హెచ్ఎం రవి, ఐనాపూర్ పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్‌రెడ్డి, గురువన్నపేట హెచ్ఎం రాజు, కొమురవెల్లి కాంప్లెక్స్ సెక్రెటరీ రాజ మల్లయ్య, వివిధ పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, సన్మాన గ్రహీతలు, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

**బెజ్జంకి, సెప్టెంబరు 16, ప్రభాతవార్త :** మండల పరిధిలోని దేవక్కపల్లి, ఎల్లంపల్లి, తలార్విసిపల్లి గ్రామాల్లో ఇటీవల పలు కారణాలతో మృతి చెందిన ఐలేని మనవ్వ, సంఘం రాజేందర్, తాళ్ల రాజవ్వ, మెండె కొమురయ్య, తాటి జ్యోతిల కుటుంబీకులను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మంగళవారం పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట ఎఎంసి చైర్మన్ పులి కృష్ణ, వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ చైర్మన్ జెల్ల ప్రభాకర్, పార్టీ నాయకులు ఒగ్గు దామోదర్, రత్నాకర్‌రెడినడ, బైర సంతోష్, గూడెల్లి శ్రీకాంత్, అక్కరవేణి పోచయ్య, సంగెం మధు, సందీప్, హరికృష్ణ, సంపత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### కంప్యూటర్ ఆపరేటర్ల వేతనాలను వెంటనే చెల్లించాలి

**జగదేవ్‌పూర్, సెప్టెంబరు 16 (ప్రభాతవార్త):** తెలంగాణ ఈ–పంచాయతీ వ్యవస్థలో క్లస్టర్ డాటా ఎంట్రీ కంప్యూటర్ ఆపరేటర్లుగా 11 సంవత్సరాలుగా పనిచేస్తున్నా తమకు ఎలాంటి గుర్తింపు లేదని ఈ–పంచాయతీ సిద్దిపేట జిల్లా నాయకులు పేర్కొన్నారు. చాలీచాలని వేతనాలతో అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కుంటూ జీవనం సాగిస్తున్నామని, రెండు నెలలుగా వేతనాలు అందకపోవడంతో ఆర్థిక పరిస్థితులు ఇబ్బందిగా మారాయని, రెండు రోజుల క్రితం నల్లగొండ జిల్లాలో కంప్యూటర్ ఆపరేటర్ వేతనాలు రాక ఆర్థిక ఇబ్బందులతో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడని, ఇలాంటి సంఘటనలు ఏ జిల్లాలో కూడా పునరావృతం కాకుండా ప్రభుత్వం వెంటనే వేతనాలు చెల్లించి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.

# అల్లాదుర్గంలో భారీ వర్షం

### ప్రధాన రహదారిపై వరద నీరు..అలుగు పారిన పెద్ద పటేల్ చెరువు

**అల్లాదుర్గం, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:**

మండలంలో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో ప్రజలు పరేషాన్ అవుతున్నారు. భారీ వర్షాలకు ప్రధాన రహదారులపై వరదనీరు ప్రవహిం చడం, చెరువు కట్టలు తెగి రోడ్డుపై పారుతుండటం తో అటుగా ప్రయాణాలు చేయడం కష్టతరంగా మారింది. భారీ వర్షాలకు పలు చెరువులు నిండు కుండలా బారి కళకళలాడుతుండగా మరికొన్ని చెరు వులు తూములను, కట్టలను తెంచుకుని వరద నీరు రోడ్డుపాలవుతూ, సాగవుతున్న పంటల్లోకి చేరుకుని పంటలను నాశనం చేస్తున్నాయి. చెరువులు కళకళ లాడుతున్నాయని అన్నదాతలు సంతోషం వ్యక్తం చేయాలో, ఆరుగాలం కష్టపడి అప్పులు చేసి పెట్టు బడులు పెట్టి సాగుచేసుకుంటున్న పంటలు నీటి పాలవుతున్నాయని బాధపడాలో తెలియక అన్నదాతల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అల్లాదుర్గం నుంచి 161వ జాతీయ రహదారి వరకు ఉన్న బిటి రోడ్డుపై వరద నీరు ప్రవహిస్తుండటంతో ప్రయాణం చేసే వీలు లేక ప్రయాణికులు పడుతున్న పాట్లు చెప్పనలవిగా ఉన్నాయి. భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు బయటకు రావద్దని, రోడ్డుపై వరద నీరు ప్రవహి స్తుండటంతో పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేశారు. అల్లాదుర్గంలోని బట్టికుంట చెరువు కట్ట తెగిపోయి చెరువులోని వరద నీరంతా రోడ్డుపై నుంచి ప్రవహి స్తుండంతో రోడ్డు కోతకు గురవుతోంది. వరద ప్రవా హానికి రెండు మూడు ద్విచక్ర వాహనాలు కొట్టుకు పోయిన సంఘటనలు ఉన్నాయి. భారీ వర్షాలతో తెగిపోయిన చెరువు కట్టలను, ధ్వంసమైన రోడ్లకు వెంటనే మరమ్మతులు చేయించాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

### సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు అందజేత

**మర్కుక్, సెప్టెంబరు 16 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని పాముల పర్తి గ్రామానికి చెందిన తుప్పతి స్వామి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తుచేసుకోగా మంజూరైన రూ.33వేల చెక్కును మంగళవారం మాజీ ఎంపిపి పాండుగౌడ్ లబ్దిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా పాండుగౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేద లకు ఎంతో ఉపయోగపడుతుందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# విద్యా వ్యవస్థ పటిష్టతకు సంపూర్ణ సహకారం

### శాసన మండలి సభ్యులు శ్రీపాల్‌రెడ్డి

**గజ్వేల్ టౌన్, సెప్టెంబరు 16 (ప్రభాతవార్త):**

రాష్ట్రంలో విద్యావ్యవస్థ పటిష్టతకు పిఆర్‌టియు సంపూర్ణ సహకారం అందిస్తుందని ఉపాధ్యాయ శాసనమండలిసభ్యులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం గజ్వేల్‌లో జరిగిన మహమ్మద్ గఫార్ పదవీ విరమణ అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవరెడ్డి, శాసనమండలి పిఆర్‌టియు అభ్యర్థి వంగ మహేందర్‌రెడ్డి, సంఘ జిల్లా బాధ్యులు ఇంద్రసేనారెడ్డి, శశిధరశర్మతో కలిసి మాట్లాడారు. విద్యా వ్యవస్థ బలోపేతంలో భాగంగా ఉపాధ్యాయులు ఆంగ్ల మాధ్యమంలోనే మాట్లాడే విధంగా దృష్టిపెట్టాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయుల జీవన పరిణామ క్రమాన్ని మార్చిన ఘనత పిఆర్‌టియు సంఘానికి దక్కుతుందని స్పష్టం చేశారు. ముఖ్యం గా చుక్కా రామయ్య స్ఫూర్తితో సమాజ హితం కోరుతూ ఉపాధ్యాయుడు సమాజహితం కోసం పాటుపడాలని కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పిఆర్ టియు ముందుండి పోరాటం చేస్తుండగా, త్వరలో హెల్త్ పాలసీ, మెరుగైన పిఆర్‌సి దక్కనుందని చెప్పారు. అలాగే టెట్‌తో సంబంధం లేకుండా పదో న్నతులు, 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం, సిపిఎస్ రద్దు తదితర సమస్యల పరిష్కా రం కోసం ప్రభుత్వంతో పోరాడుతామని వివరిం చారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు వంటేరు సత్యనారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి తీగుళ్ల లింగం, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కనక రాములు, ఎండి.బషీరుద్దీన్, కె.నరసింహారెడ్డి, పి.శివశంకర్, వి.వేమారెడ్డి, వంటేరు నరసింహారెడ్డి, బాలుచరణ్, కుకునూరు శేఖర్, నరసింహారెడ్డి, పి.శ్రీనివాసరావు, పోచయ్య, భాస్కర్, మధుసూదన్ రెడ్డి, గుర్రాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



గఫార్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు శ్రీపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి


IN THE COURT OF HON'BLE CHAIRMAN (MACT) -cum- I ADDL. DISTRICT JUDGE: MEDCHAL-MALKAJGIRI DISTRICT AT : KUSHAIGUDA
M.V.O.P. No. 03 OF 2025
BETWEEN:-
Keesari Ila Goud ...Claimant
AND
Mohammad Salauddin & another ...Respondents
To, (Respondent No.1)
**Mohammad Salauddin,** S/o. Kaleem Uddin, Aged about 27 years, Occ: Business, R/o. H.No. 10-3-176, Nasarpura Street, Siddipet town & District-502103
That the claimant has filed the above M.V.O.P., against you and other Respondents before the above said Hon'ble Court seeking for the relief of grant of compensation. The Notices were also sent to you to the above said address several times in the above M.V.O.P., from the above said Hon'ble Court, but they could not be served on you. Hence, you are hereby informed that the above M.V.O.P., is stood posted to **29.09.2025** for your appearance either personally or through your counsel and as such you are hereby intimated to appear before the above said court at **10.30 a.m., on 29.09.2025,** without fail. If you don't attend the case on that date, the said M.V.O.P., will be decided in your absence. Hence this Notice.
By order of the Court
**(B. SHYAM KUMAR)**
**ADVOCATE**
Old Alwal,
Medchal-Malkajgiri District,
**Mobile No. 9948930930**

IN THE COURT OF HON'BLE CHAIRMAN (MACT) -cum- I ADDL. DISTRICT JUDGE: MEDCHAL-MALKAJGIRI DISTRICT AT : KUSHAIGUDA
M.V.O.P. No. 04 OF 2025
BETWEEN:-
Ranga Narsa Goud ...Claimant
AND
Mohammad Salauddin & another ...Respondents
To, (Respondent No.1)
**Mohammad Salauddin,** S/o. Kaleem Uddin, Aged about 27 years, Occ: Business, R/o. H.No. 10-3-176, Nasarpura Street, Siddipet town & District-502103
That the claimant has filed the above M.V.O.P., against you and other Respondents before the above said Hon'ble Court seeking for the relief of grant of compensation. The Notices were also sent to you to the above said address several times in the above M.V.O.P., from the above said Hon'ble Court, but they could not be served on you. Hence, you are hereby informed that the above M.V.O.P., is stood posted to **29.09.2025** for your appearance either personally or through your counsel and as such you are hereby intimated to appear before the above said court at **10.30 a.m., on 29.09.2025,** without fail. If you don't attend the case on that date, the said M.V.O.P., will be decided in your absence. Hence this Notice.
By order of the Court
**(B. SHYAM KUMAR)**
**ADVOCATE**
Old Alwal,
Medchal-Malkajgiri District,
**Mobile No. 9948930930**

## శ్రీశైలం పాతాళగంగలో పూలు, పత్రి నిమజ్జనం



పాతాళగంగలో పూలు, పత్రిని నిమజ్జనంచేస్తున్న దృశ్యం

**సదాశివపేట, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:**
సదాశివపేటలోని బసవేశ్వర మందిరంలో శ్రావణమాసంలో ప్రతిరోజు నందీశ్వరునికి(బసవన్న), అమ్మవారి పూజలు, విఘ్నేశ్వరునికి సమర్పించిన పూలు, పత్రిని 40సంవత్సరాలుగా ఆనవాయితీగా వస్తున్న పరంపరను, ఈసారి 41వసారి కూడా అధ్యక్షులు గందిగా రాజు నేతృత్వంలో పత్రి, పూలు పాతాళగంగలో భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. తర్వాత, శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జునస్వామికి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అధ్యక్షులు గందిగారాజు మాట్లాడుతూ, శ్రావణమాసంలో అభిషేకాలు, పూజలు నిర్వహించిన భక్తులందరికీ, సమాజ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## శ్రీగజేంద్రమోక్ష ఆశ్రమంలో పాదపూజ కార్యక్రమం



గజేంద్రమోక్ష ఆశ్రమంలో పాదపూజ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

**సిర్గాపూర్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని అంతర్గాం గ్రామంలోని శ్రీగజేంద్రమోక్ష ఆశ్రమంలో మంగళవారం కరణ్ గజేంద్రభారతి మహారాజ్‌కు గురుపాద పూజా కార్యక్రమం అంగరంగవైభవంగా నిర్వహించారు. అంతర్గాం గ్రామస్థులతోపాటు పరిసరగ్రామాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో పాదపూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తులకు మహారాజ్ ఆశీర్వచనాలు చేశారు.

## ఆకట్టుకున్న విద్యార్థినుల కళాప్రదర్శనలు



కళా ప్రదర్శనలు చేస్తున్న కెజిబివి విద్యార్థినులు

**మునిపల్లి, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:**
మునిపల్లి మండలం తాటిపల్లిలోని కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులచే నిర్వహించిన కళాప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. సాంస్కృతిక కార్యక్రమాలతో హిందీ ప్రాముఖ్యతను వివరించారు. ఈసందర్భంగా కెజిబివి ప్రత్యేకాధికారి కవిత మాట్లాడుతూ జాతీయభాష అయిన హిందీని ప్రతి ఒక్కరు నేర్చుకోవాలన్నారు. విద్యార్థులు హిందీతోపాటు అన్నిభాషలు నేర్చుకుని ఉన్నతస్థాయికి ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో విద్యార్థినులతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రేజింతల్ జడ్పిహెచ్‌ఎస్‌లో హిందీభాషా దినోత్సవం



జడ్పిహెచ్‌ఎస్‌లో హిందీభాషా దినోత్సవాన్ని జరుపుకుంటున్న దృశ్యం

**న్యాల్‌కల్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని రేజింతల్‌గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో మంగళవారం హిందీభాషా దినోత్సవాన్ని ఘనంగాజరుపుకున్నారు. హిందీ జాతీయ, దేశభాష అని, హిందీ ప్రాముఖ్యతను విద్యార్థులు ఉపన్యాసాలు, పాటలు, నాటికల ద్వారా వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురునాథ్, ఎపిసి చైర్మన్ బసయ్యస్వామి, ఉపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, క్రిష్ణ, సరిత, సంగమేశ్వర్, జైసింగ్, నరేందర్, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

### బిసి సంక్షేమ సంఘం
## తెలంగాణ చీఫ్ అడ్వైజర్‌కు సన్మానం



బస్వరాజ్‌ను సన్మానిస్తున్న వీరశైవ లింగాయత్ సమాజం నాయకులు

**సదాశివపేట, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర వీరశైవ లింగాయత్ సమాజనాయకులు బసవరాజును జాతీయ బిసి సంక్షేమసంఘం తెలంగాణరాష్ట్ర చీఫ్ అడ్వైజర్‌గా నియమించినందుకు వీరశైవ లింగాయత్ సమాజనాయకులు ఘనంగా సన్మానించారు. సదశివాపేట వీరశైవ లింగాయత్ సమాజ అధ్యక్షులు గంధిగా రాజు మాట్లాడుతూ బిసిసంఘంలో స్థానంకల్పించినందుకు ఆర్.కృష్ణయ్యకు ధన్యవాదాలు తెలియజేశారు. జిల్లా యువజన అధ్యక్షులు బుగ్గనగారి మల్లికార్జున్ మాట్లాడుతూ, వీరశైవ లింగాయత్‌లకు మరిన్ని అవకాశాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లాసలహాదారులు అనిమిశెట్టి జయప్రకాష్, వీర్‌మహేందర్‌జీ, జిల్లా ఉపాధ్యక్షులు నందులు సన్మానించారు.

### పాపన్నపేట మండల
## యుటిఎఫ్ అధ్యక్షులుగా భూషణం

**పాపన్నపేట, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:**
తెలంగాణరాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అధ్యక్షులుగా భూషణం ఎన్నికయ్యారు. ఈమేరకు కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా భూషణం, ప్రధానకార్యదర్శిగా రఫీక్, కోశాధికారిగా కెవిఆర్ నాయుడు, ఉపాధ్యక్షులుగా బాబు, వనిత, సులక్ష్మి, జిల్లా కార్యదర్శులుగా అనిల్‌కుమార్, శ్రావణ్‌కుమార్, మండలకార్యదర్శులుగా మోహన్‌రావు, వెంకటేష్, ఎల్లయ్య, నవీన్‌కుమార్, లక్ష్మణ్‌కుమార్‌లను ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భీమ్లా వ్యవహరించారు. ఎన్నికల అధికారిగా జిల్లా ఉపాధ్యక్షులు రవీందర్‌రెడ్డి వ్యవహరించారు.

# రెవిన్యూ క్లస్టర్‌కు జిపివోలు కేటాయింపు

**పుల్‌కల్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:**
ఉమ్మడి పుల్‌కల్ మండలానికి గ్రామ పరిపాలన అధికారులను నియమిస్తూ తహసీల్దార్ బాధ్యతలు అప్పగించారు. మండలంలోని 15రెవిన్యూ గ్రామాలను 7క్లస్టర్‌లుగా విభజించి అధికారులను నియమించారు. గొంగ్లూరు క్లస్టర్‌కు ఎం.నాగయ్య, ఇటిక్యాల-లక్ష్మీసాగరకు మహమ్మద్ పాషా, పెద్దారెడ్డిపేట-రాయిపహాడ్-మంతూర్‌కు బబి ఆంజనేయులను జిపివోలుగా నియమించారు. పుల్‌కల్ తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ సహాయకులుగా విధులు నిర్వహిస్తున్న మాధవికి పుల్‌కల్-ముద్దాయిపేట, సింగూరు-పోచారంకు పిపి మహేశ్వరీని, ముదిమాణిక్యం-బస్వాపూర్‌కు బి.మహేశ్వరిని, మిన్పూర్-కోడూర్-ఇసోజిపేటకు రఘురాములును ఇంచార్జి క్లస్టర్లుగా నియమించారు.

**చౌటకూరు మండలంలో...**
చౌటకూరు మండలంలోని 14రెవిన్యూ గ్రామాలను 7క్లస్టర్లుగా విభజించి 7గురు అధికారులను నియమించారు. శివంపేట-గంగోజిపేటకు గొడుగు



పుల్‌కల్‌లో ప్రజాపాలన అధికారులు

ఈశ్వర్, సుల్తాన్‌పూర్-సరాఫ్‌పల్లి-శేరిరాంరెడ్డిగూడెంకు బైండ్ల రమేశ్, కోర్పోలుకు బాయికాడి బాలయ్య, చక్రియాల్-లింగంపల్లికి-వెంకటకిష్టాపూర్‌కు మనీష, పోసానిపల్లికి ఎండి ఖాజాసమీర్, చౌటకూరు-బద్రిగూడెం-ఉప్పరిగూడెం-బొమ్మారెడ్డిగూడెం క్లస్టర్‌కు ఎన్.సత్యనారాయణలను నియమించగా అధికారులు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.

## మాజీమంత్రిని కలిసిన ఎమ్మెల్యే



మాజీమంత్రి హరీష్‌రావును కలిసిన ఎమ్మెల్యే, డిసిఎంఎస్ చైర్మన్‌లు

**జహీరాబాద్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:**
మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావును ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్‌ల ఆధ్వర్యంలో బిఆర్‌ఎస్ నాయకులు హైద్రాబాద్‌లోని స్వగృహంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఇటీవల మాజీ మున్సిపల్ చైర్మన్ అల్లాడి నర్సింలు, మాజీ ఎంపిపి అధ్యక్షులు విజయకుమార్, కేతకి ఆలయ మాజీ చైర్మన్ నీల వెంకటేశంలు మానససరోవర తీర్థయాత్రలు ముగించుకుని తిరిగి వచ్చిన సందర్భంగా మాజీ మంత్రికి తీర్థప్రసాదాలు అందించేందుకు మాజీ మంత్రిని కలుసుకుని తీర్థప్రసాదాలు, రుద్రాక్షలు అందచేశారు. మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావును కలిసినవారిలో మాజీ సిడిసి చైర్మన్ ఉమాకాంత్ పాటిల్ ఉన్నారు. బిఆర్‌ఎస్ పార్టీలో చోటుచేసుకుంటున్న సంఘటనకు తమ పూర్తిమద్దతు హరీష్‌రావుకే ఉంటుందని నాయకులు పేర్కొన్నారు.

## రాబోయే ఎన్నికలలో బిసిలదే రాజ్యాధికారం

**మునిపల్లి, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:**
ఈనెల 17న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న రాజకీయపార్టీ ఏర్పాటుకు బిసిలు అధికసంఖ్యలో హాజరు కావాలని పొలిటికల్ జెఎసి సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ రమేష్‌యాదవ్ పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 17 అంటే తెలంగాణ విమోచనదినం అని ఒకపార్టీ, విద్రోహదినం అని ఒకపార్టీ పబ్బంగడుపుతూ, ఎవరి రాజకీయాలు వారుచేస్తూ, బిసిలను నయవంచనకు గురిచేస్తూనే ఉన్నారన్నారు. సెప్టెంబర్ 17 అంటే ఏంటో బిసి రాజకీయపార్టీ ప్రకటన కార్యక్రమంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వివరిస్తారన్నారు. బిసిలయుద్ధం ప్రారంభమైందన్నారు. దశాబ్దాలతరబడి బిసిలను దోపిడీచేస్తున్న అగ్రకులాలపై, పెత్తనం చెలాయిస్తున్న పార్టీలపై సమరశంఖం పూరించాలని రమేష్‌యాదవ్ అన్నారు.

## ప్రహరీగోడ నిర్మాణానికి కార్పొరేటర్ భూమిపూజ



ప్రహరీగోడ నిర్మాణానికి శ్రీకారం చుడుతున్న కార్పొరేటర్ పుష్పనగేష్

**రామచంద్రాపురం, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:**
రామచంద్రాపురం డివిజన్ శ్రీనివాస్‌నగర్ కాలనీలోని ముస్లిం శ్మశానవాటికలో గతంలో కురిసిన భారీవర్షాలకు దెబ్బతిన్న ప్రహరీగోడ స్థానంలో కొత్త ప్రహరీగోడ నిర్మాణానికి కార్పొరేటర్, జిహెచ్‌ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బూరుగడ్డ పుష్పనగేష్ మంగళవారం 7లక్షల రూపాయలతో నిర్మాణపనులకు భూమిపూజా కార్యక్రమాలుచేసి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు అబ్దుల్ ఘనీ, అబ్దుల్ గఫర్, అబ్దుల్ ఖదీర్, హబీబ్, జానీ, కిరోసిన్ హబీబ్, పీటర్ పాల్స్, అక్బర్, నయీమ్, అహ్మద్, అక్బర్, అలీబాబా, మోయినుద్దీన్ స్రామాట్, శాంతమ్మ, శ్రీశైలం, ఇబ్రహీం, ఇర్ఫాన్, బాబా, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ప్రభుత్వం కాదు...బకాయిల ప్రభుత్వం

-బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి

**రామచంద్రాపురం, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:**
తెలంగాణలో సాగుకున్నది ఇందిరమ్మ ప్రభుత్వం కాదని, బకాయిల పాలన సాగుతోందని పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి ధ్వజమెత్తారు. మంగళవారం ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ ఫీజు బకాయిలకోసం సోమవారం విద్యాసంస్థలు బంద్, నేడు ఆరోగ్యశ్రీ బిల్లులకోసం ఆరోగ్యశ్రీ సేవలు బంద్‌ను ప్రకటించాయని గుర్తుచేశారు. అసమర్థ ప్రభుత్వవిధానాలతో విద్యార్థులకు కార్పొరేట్ చదువు, కార్పొరేటర్ వైద్యం అందనిద్రాక్షలా మారాయని విచారం వ్యక్తంచేశారు. విద్య, వైద్యంమీద ప్రత్యేకదృష్టి పెట్టాల్సిన రాష్ట్ర ప్రభుత్వం చేతులెత్తేయడం దారుణమని దుయ్యబట్టారు. బడా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించేందుకు కోట్లరూపాయలు మంజూరు చేస్తున్న సిఎం రేవంత్‌రెడ్డి విద్యార్థులకు ఫీజులు ఇవ్వడానికి, పేదప్రజలకు వైద్యం అందించేందుకు ఆరోగ్యశ్రీ బిల్లులకు పైసలులేవని ప్రభుత్వం చెప్పడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. ప్రభుత్వం స్పందించి రూ.1700కోట్ల ఫీజు బకాయిలు, రూ.1200కోట్ల ఆరోగ్యశ్రీ బిల్లులు చెల్లంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు తీవ్రతరం చేయాల్సి వస్తుందని అంజిరెడ్డి హెచ్చరించారు.

## మండల పించన్‌దారుల సంఘం అధ్యక్షుడిగా హఫీజ్



మండల పింఛన్‌దారుల నూతన కార్యవర్గం

**పాపన్నపేట, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:**
పాపన్నపేట మండల పింఛన్‌దారుల సంఘం అధ్యక్షులుగా హఫీజ్ ఎన్నికయ్యారు. మండలకేంద్రమైన పాపన్నపేట మంజీర గార్డెన్స్‌లో మంగళవారం జరిగిన ఎన్నికల్లో ప్రధానకార్యదర్శిగా ఎ.సుధాకర్, ఫైనాన్స్ సెక్రటరీగా టప్ప రాములు, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా వామన్రావు, ఉపాధక్షులుగా నర్సారెడ్డి, సరోజని, జాయింట్‌సెక్రటరీగా తిమ్మయ్యగారి లక్షి   ్మ, పబ్లిసిటీ కార్యదర్శిగా మహిపాల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమానికి ఎన్నికల అధికారిగా జిల్లా పింఛన్‌దారుల సంఘం అధక్షులు జగదీష్‌చంద్ర, ఎన్నికల రిటర్నింగ్ అధికారి గోలి కుమార్, పరిశీలకులు సత్యనారాయణ, మండల సీనియర్ ప్రధానోపాధ్యాయులు కె.మహెందర్‌రెడ్డి, టి.మాణయ్య, మోహన్‌రాజు, తుకా రం, నర్సింగరావు, వెంకటేశం, రాజయ్య, డి.క్రిష్ణమూర్తి, క్రిష్ణమూర్తి, తది తరులు పాల్గొన్నారు.

## కొల్లూర్‌లో ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు

**రామచంద్రాపురం, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:**
పటాన్‌చెరు నియోజకవర్గం తెల్లాపూర్ మున్సిపల్‌పరిధిలోని కొల్లూరు ఫేజ్-2 డబుల్ బెడ్‌రూం ప్రాంగణంలో మంగళవారం మిలాద్ ఉన్ నబీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో పటాన్‌చెరు నియోజకవర్గ బిఆర్‌ఎస్ కో-ఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ్‌రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో తెల్లా పూర్ మాజీసర్పంచ్ సోమిరెడ్డి, బిఆర్‌ఎస్‌యూత్‌నాయకులు సాయిచరణ్‌గౌడ్, మాజీకౌన్సిలర్లు, బిఆర్‌ఎస్‌నాయకులు, డబుల్ బెడ్‌రూం సెక్టార్ ఇన్‌చార్జీలు, మైనార్టీలు పాల్గొన్నారు.

## నేడు తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

-ఎంపిడిఓ బిసి శారదాదేవి

**సిర్గాపూర్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:**
ఈనెల 17వ తారీఖున ఉదయం 9.45గంటలకు మండలకేంద్రమైన సిర్గాపూర్‌లోని మండలపరిషత్ కార్యాలయంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయజెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి బిసి శారదాదేవి పేర్కొన్నారు. కార్యక్రమం విజయవంతం చేసేందుకు ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు పెద్దసంఖ్యలో పాల్గొనాలని ఎంపిడిఓ బిసి శారదాదేవి ఆహ్వానించారు.

# అంకితభావంతో పనిచేస్తే సత్ఫలితాలు

-సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్‌పంకజ్
-హత్నూర పోలీస్‌స్టేషన్‌ను పరిశీలించిన జిల్లా ఎస్పీ



రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ పరితోష్‌పంకజ్

**హత్నూర, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:**
విధులపట్ల అంకితభావంతో పనిచేస్తే సత్ఫలితాలు సాధించవచ్చునని జిల్లా ఎస్పీ పరితోష్‌పంకజ్ అన్నారు. వార్షికతనిఖీలలో భాగంగా మంగళవారం హత్నూర పోలీసుస్టేషన్‌ను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ సందర్శించారు. హత్నూర పోలీసు గౌరవ వందనం స్వీకరించి, డిఎస్పీతోకలిసి స్టేషన్ ఆవరణలో మొక్కనునాటారు. అనంతరం స్టేషన్ ఆవరణ పరిశుభ్రత, సిబ్బంది బ్యారక్స్, స్టేషన్ రికార్డులను పరిశీలించారు. సిబ్బంది కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేసి, వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఉన్న స్వాధీనం చేసుకున్న/కేసులో ఉన్న వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ రికార్డులను తనిఖీ చేస్తూ ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తును చేయాలని సూచిస్తూ, స్టేషన్‌కు వచ్చిన ప్రతి దరఖాస్తును ఆన్లైన్‌లో నమోదుచేయాలని ఎస్‌హెచ్‌ఓకు సూచించారు. విలేజ్ పోలీసు అధికారులకు తమకు కేటాయించిన విలేజ్‌పై పూర్తి అవగాహన ఉండాలని, గ్రామపెద్దలతో, యువతతో సత్సంబంధాలను కలిగి ఉండాలని సూచించారు. స్టేషన్ పరిదిలోగల కేడీ, సస్పెక్ట్, రౌడీలను తరుచూ చెక్ చేస్తూ ఆన్లైన్లో నమోదుచేయాలని, అనుమానిత వ్యక్తులను పాపిలోన్ డివైస్‌ను వినియోగించి, వేలిముద్రలను చెక్‌చేయాలని అన్నారు. ఆస్తి సంబంధిత నేరాలు జరుగుతున్న ప్రాంతాలను హాట్ స్పాట్స్‌గా గుర్తించి, నిఘా కట్టుదిట్టం చేయాలని, నేరాలను అదుపులో ఉంచాలని, జరిగిన నేరాలను ఛేదించడంలో ఉపయోగపడే సిసి కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ సూచించారు. స్టేషన్ రికార్డులైన పార్ట్ 1,5 పెండింగ్‌లేకుండా చూడాలని సూచించారు. సైబర్ నేరాల నివారణకు వివిధ స్కూల్స్ కళాశాలలు, పని ప్రదేశాలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా ప్రతిరోజు వాహనాల తనిఖీ నిర్వహిస్తూ, అనుమానిత వాహనాలను అదుపులోకి తీసుకోవాలని అన్నారు. బ్లూకోల్ట్స్ సిబ్బంది ప్రతి పాయింట్‌ను తనిఖీ చేయాలని, డయల్100 కాల్స్‌కు త్వరితగతిన స్పందించాలని సూచించారు. ఆధునిక సాంకేతికతకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర పోలీసుశాఖ అందుబాటులోనికి తీసుకువచ్చిన సిసిటిఎన్‌ఎస్ 2.0, పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, టిఎస్‌కాప్, హెచ్‌ఆర్‌ఎంఎస్, ఈసాక్ష   ్య, టెక్‌డా టం, ఐరాడ్‌దర్పణ్, టిఈఐఆర్, సైబర్‌క్రైమ్ నియంత్రణ, సిడిఆర్, సిఇఐఆర్ పోర్టల్, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్, బాడీ ఓన్ కెమెరాల వంటి అన్నిరకాల సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లపై పూర్తి స్థాయిలో పట్టుసాధించి, నేరాల నియంత్రణలో కీలకంగా వ్యవహరించాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ, విధినిర్వహణలో అంకితభావంతో పనిచేయాలని. ఎవరికి కేటాయించిన విధులను వారు సక్రమంగా నిర్వహించాలని అన్నారు. డ్యూటీపరంగా లేదా వ్యకిగతంగా ఎలాంటి సమస్య ఉన్నా, నేరుగా నన్ను కలుసుకోవచ్చని అన్నారు. పోలీస్ స్టేషన్, రికార్డుల పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ ఎస్సై శ్రీధర్‌రెడ్డిని అభినందించారు. ఆయన వెంట పటాన్‌చెరు డియస్పీ ప్రభాకర్, జిన్నారం సర్కిల్ ఇన్స్పెక్టర్ నయీం, సిసి విజయ్ పవార్‌లు ఉన్నారు.

### శివాజీరావుపాటిల్‌కు
## నివాళులు అర్పించిన చంద్రశేఖర్‌రెడ్డి

**సిర్గాపూర్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:**
మండలకేంద్రమైన సిర్గాపూర్‌కుచెందిన కాంగ్రెస్‌నాయకులు శివాజీరావుపాటిల్ అనారోగ్యంతో మృతిచెందినట్లు తెలుసుకున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి శివాజీరావుపాటిల్ నివాసానికి చేరుకుని ఆయన భౌతికకాయానికి నివాళులు అర్పించి కుటుంబసభ్యులకు సానుభూతిప్రకటించారు. చంద్రశేఖర్‌రెడ్డితోపాటు మాజీసర్పంచ్, నాయకులు యాదవరెడ్డి, శ్రీనివాసరావుపాటిల్, రామ్‌రావు, విఠల్‌రావు, శ్యామ్‌రావు, సంతోష్‌రావుపాటిల్, జమీల్, ఎస్సీసెల్ మండల అధ్యక్షులు కృష్ణ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## ఉత్తమ ఉపాధ్యాయులుగా రవికుమార్

-సన్మానించిన అధికారులు



హెచ్‌ఎం రవికుమార్‌ను సన్మానిస్తున్న ఎంపిడిఓ, ఎంఈఓ

**జహీరాబాద్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:**
నియోజకవర్గంలోని కోహీర్ మండలపరిధిలోని లాలకుంట పాఠశాలలో ఎల్‌ఎఫ్‌ఎల్ ప్రధానోపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికకావడంతో మంగళవారం ఘనంగా సన్మానించారు. రైతువేదికలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయలు రవికుమార్‌తో పాటు ఆయాపాఠశాలల్లో విధులు నిర్వహిస్తూ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైనవారికి ఎంపిడిఓ భారతి, మండలవిద్యాధికారి జాకీర్ హుస్సేన్, తహసీల్దార్‌లు శాలువాలుకప్పి మొమెంటోలు అందించి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



మొమెంటోలు అందుకుంటున్న ఉపాధ్యాయులు

**చిలిపిచెడ్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైనటువంటి చిలిప్‌చెడ్ రైతువేదిక శీలంపల్లిలో ఘనంగా ఉపాధ్యాయదినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఇందులో మండలవిద్యాధికారి విటల్ మాట్లాడుతూ, ఉపాధ్యాయులసేవలు విలువైనవని, ఉపాధ్యాయులందరూ సమష్టిగా కృషిచేయాలని తెలిపారు. అలాగే మండలస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులందరినీ ఘనంగా సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో ఎంపిడిఓ ప్రశాంత్, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ధనమూర్తి, వివిధ పాఠశాలల గెజిటెడ్ హెడ్మాస్టర్లు, వివిధసంఘాలనాయకులు పాల్గొనడం జరిగింది. మండలస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా తారాసింగ్, ఎస్.కృష్ణ, మోహన్, పద్మజ, శంకర్ సింగ్‌రాథోడ్, శ్రీనివాస్, ఎస్.విష్ణు, విష్ణువర్ధన్, మధులత, మురళి, శ్రీకాంత్, సోబి, మహేష్‌కుమార్, వెంకటకృష్ణ, బుచ్చి రాములు, శ్రీలత, అనిల్, స్వప్న, రామచంద్రారెడ్డి ఎంపికయ్యారు.

## దీక్షబూనిన గిరిజనులు



మాట్లాడుతున్న శేఖర్ మహారాజ్

**కంగ్టి, సెప్టెంబరు 16 ప్రభాతవార్త:**
కంగ్టి మండలంలో దెగుల్వాడి చందర్నాయక్ తండాలో మంగళవారం గిరిజనులు గ్రామంలో భవాని..సేవాలాల్‌మందిరంవద్ద పోరదేవి పూజారి శేఖర్‌మహారాజ్ చేతులమీదుగా భక్తులు దీక్షను స్వీకరించారు. తదనంతరం భోగబండార్ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొని ప్రసాదం స్వీకరించారు. మహారాజ్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు దైవమార్గంలో నడచుకోవాలని, అందరు ఐక్యతతో ఉండాలని, దీక్షలు చేపట్టినవారికి సహాయం చేయాలని సూచించారు. మహారాజ్‌తోపాటు చంద్రశేఖర్‌రెడ్డి కమిటీ సభ్యులు శాలువాతో సన్మానంచేసి తీర్థప్రసాదాలు అందించారు.

## తీరని యూరియా కష్టాలు

-ఉదయం నుంచే యూరియా కోసం పడిగాపులు



చందంపేట సహకార సంఘం ముందు బారులుతీరిన రైతులు

**చిన్నశంకరంపేట, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:**
రైతన్నను రోజు రోజుకు యూరియా కష్టాలు వెంటాడుతున్నాయి. పొద్దస్తమానం పడిగాపులు పడిన కావలసినన్ని యూరియా బస్తాలు దొరకడం లేదు. తిండి తిప్పలు మానేసి యూరియా కోసం పడిగాపులు కాస్తున్నారు. మంగళవారం మండలంలోని చందంపేట సహకార సంఘం వద్ద వివిధ గ్రామాల రైతులు తెల్లవారు జాము నుంచే పడిగాపులు పడుతున్నారు. సహకార సంఘాల వద్దకు యూరియా వచ్చిందని తెలియగానే పెద్ద ఎత్తున మహిళా రైతులు, రైతులు అక్కడికి తరలివెళ్లి చెప్పులను క్యూ లైన్లో పెడుతున్నారు. అలాగే రైతులు కూడ క్యూ లైన్‌లో నిల్చోంటున్నారు. పోలీసులు కల్పించుకొని వారిని సముదాయించి వరుసలో నిల్చోబెడుతున్నారు. ప్రభుత్వం స్పందించి యూరియా కొరతను తీర్చాలని రైతులు కోరుతున్నారు.

## రక్తదానం చేసిన బిజెపి నాయకులు

**సిర్గాపూర్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:**
భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడీ 75వ జన్మదినంను పురస్కరించుకుని బిజెపి ఆధ్వర్యంలో మంగళవారం రక్తదానం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో మండల బిజెపి అధ్యక్షులు శంకర్‌రావు పాటిల్ రక్తదానం చేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు అరుణ్‌రాజ్, ఎం.గోపాల్‌రెడ్డి, సూర్యకాంత్, అంబన్న, సుభాష్‌నగర్, నర్సింగ్‌రావుపాటిల్, బాలాజీపాటిల్, సంబాజీపాటిల్, బూత్‌నాయకులు, శక్తికేంద్ర ఇంచార్జీలు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.